


## మన ఊరు మన బడికి సీఎంఆర్ షాపింగ్‌మాల్ రూ.50లక్షల వితరణ

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 09, సెప్టెంబర్ 2022 16 పేజీలు

- సరిహద్దుల్లో ఉద్రిక్తత
- రంగంలోకి ఎన్ఎస్‌జీ కమాండోలు ...?
- మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో విస్తృత కూబింగ్
- చర్ల కమాండర్ రజితఘటనపై మావోల పోస్టుమార్టం
- అసలేం జరిగిందని ఆరా తీస్తున్న అగ్రనేతలు
- రజిత, ధని అరెస్టును ధృవీకరించిన పోలీసులు
- ఆమెపై 81 కేసులు ఉన్నట్లు వెల్లడి
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్

2 లో..



# హై అలర్ట్

చర్ల, ప్రభాతవార్త : మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో అలజడి నెలకొంది. గోదావరి పరివాహక ప్రాంతాలైన మహరాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మూడు రాష్ట్రాల సరిహద్దులలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ బలగాలు ఎన్ఎస్‌జీ కమాండోలను రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది. 120 మంది సభ్యులు గల ఈ బృందం ఆరు బ్యాచ్‌లుగా విడిపోయి స్థానిక బలగాలతో కలిసి అడవులను జల్లెడ పడుతున్నట్లు సమాచారం. ఇటీవల సరిహద్దు దండకారణ్యంలో మావోయిస్టులు కార్యకలాపాలు ఉధృతం చేసారు. తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టులు పూర్వవైభవం కోసం ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు ప్రభావిత జిల్లాలైన భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో తమ కార్యకలాపాలకు పదును పెట్టారు. వీరి కార్యకలాపాలపై నిఘా వర్గాలు మూడు జిల్లాల పోలీసులను అప్రమత్తం చేసారు.



### సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా..

# కూనంనేని

కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శిగా కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నాయకులు కూనంనేని సాంబశివరావు గురువారం ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సీపీఐ 3వ రాష్ట్ర మహా సభల్లో ఈ పదవి ఎన్నిక కోసం వాడీవేడి చర్చలు జరిగాయి. పోటీలో ప్రధానంగా మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు పేర్లు వినిపించాయి. ఉత్కంఠభరితంగా సాగిన చర్చల్లో ఎట్టకేలకు కూనంనేని పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

2 లో..

### కూనంనేని ప్రొఫైల్

పేరు : కూనంనేని సాంబశివరావు
తండ్రి : వెంకటరత్నం
పుట్టినతేదీ : 14 జనవరి 1956 (67 ఏళ్లు)
విద్యార్హత : డిగ్రీ బీఏ
కుటుంబ నేపథ్యం : భార్య ప్రమీలాదేవి, కుమారుడు భరత్, కుమార్తె క్రాంతి,
ప్రస్తుత పదవి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికయ్యారు



## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

2వ పేజీలో...

# చర్యలు శూన్యమేనా.?

- వసతి గృహాల్లో పందికొక్కులు
- 'గురుకులం' ఘటనపై అధికారుల మొద్దునిద్ర
- బియ్యం మాయంలో హస్తం ఎవరిది.?
- బియ్యం పక్కదారి పడుతున్నా పట్టించుకోవడం లేదు
- ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించిన జిల్లా అధికారులు.!
- జాప్యం ఎక్కడ జరుగుతోంది...?
- ప్రధానాచార్యుడి కనుసన్నల్లోనే విచారణ..?
- అంతా వారికి అనుకూలమే అంటున్న ప్రజలు




2 లో..

పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: ప్రభుత్వ వసతి గృహాల్లో ఎక్కువ శాతం మంది పిల్లలు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారే ఉంటారు. ఎందుకంటే మారుమూల గ్రామాల్లో నిరుపేదలైన తల్లి దండ్రులు రోజువారీ కూలీ చేసు కొని తమ కుటుంబ పోషణ చేస్తారు. చాలా మంది పిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటంతో, లేక తమ కుటుంబ పరిస్థితి బాగో లేకపోవడంతో వసతి గృహాల్లో చేరి విద్యనభ్యసిస్తుంటారు. ప్రతి ఒక్కరికీ మంచి ఆహారం అందించాలనే సదు ద్దేశంతో తెలంగాణ సర్కార్ వసతి గృహా ల్లో సన్నబియ్యంతో భోజనం అంది స్తోంది. అయితే ఇదే అదునుగా

# అంగట్లో 40 రోజుల పసికందు

- పోషణభారం పేరుతో విక్రయం
- గతంలోనూ పెద్ద కుమార్తెకు బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నం



2వ పేజీలో...

సుజాతనగర్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధిస్తున్న నేటి రోజుల్లో ఆడపిల్లలు అంగట్లో బొమ్మల్లా విక్రయాలకు గురవుతూనే ఉన్నారు. అభం శుభం తెలియని 40 రోజుల చిన్నారిని తన కన్న తండ్రి

# హై అలర్ట్

## (మొదటి పేజీ తరువాయి..)

### –సరిహద్దుల్లో ఉద్రిక్తత

తెలంగాణా ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మావోయిస్టు ఉద్యమంలో అసువుల బాసిన అమరవీరులకు నివాళి అర్పిస్తూ ఛత్తీస్‌ఘడ్‌లోని అటవీప్రాంతంలో నిలువెత్తు స్థూపం ఆవిష్కరించి వారోత్సవాలను విజయవంతం చేశారు. వారోత్సవాల వీడియోలను మీడియాకు సైతం విడుదల చేశారు. ఈ ఘటనతో తెలంగాణ పోలీసులు మరింత అప్రమత్తం అయ్యారు. అయినా ఇటీవల వరుస ఘటనలు చోటుచేసుకోవడంతో మావోయిస్టు చర్యలు పోలీసులకు మింగుడు పడని విషయంగా మారింది. గత నెల 21న మాజీ దళ సభ్యులు జీవన్‌ను కిష్టారంపాడులో అదుపులోకి తీసుకుని మూడు రోజుల అనంతరం ప్రజాకోర్టు నిర్వహించి క్షమాభిక్ష పెట్టి బేషరతుగా విడుదల చేశారు. జీవన్ విడుదల చేసిన వారం రోజులు గడవక ముందే కుర్నపల్లి ఉపసర్పంచ్ ఇర్పా రాముడుని ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యచేశారు. వరుస సంఘటనలు పోలీసులు మోస్టు వాంటెడ్ పర్సన్ ఆజాద్ నేతృత్వంలోనే జరిగాయి. దీంతో ఆజాద్‌నే టార్గెట్ చేసి పోలీసులు తమ వ్యూహాలకు పదును పెట్టారు. అందులో బాగంగా మావోయిస్టు అగ్రనేతలైన ఆజాద్, అరుణ, మధు, రజిత, రాజేష్, బాలు, సందీప్, రాందాస్ ఫోటోలతో ఉన్న పోస్టర్‌ని విడుదల చేశారు. వీరి సమాచారం తెలిపిన వారికి మూడు లక్షల నుండి 10 లక్షల వరకు రివార్డు ఇస్తామని ప్రకటించారు. మరో అడుగు ముందుకేసి మునుపెన్నడూ లేని విధంగా కూంబింగ్ చేస్తున్న ఫోటోలను పత్రికలకు విడుదల చేసి అందుకు సంబంధించి ప్రకటన విడుదల చేశారు. అనంతరం పరిణామ క్రమంలో మావోయిస్టు అగ్రనేత పోలీసుల మోస్ట్ వాంటెడ్ పర్సన్ ఆజాద్ మరికొంత మంది డోకుపాడు అటవీప్రాంతంలో తలదాచుకన్నారన్నా పక్కా సమాచారంతో పోలీసులు ఆ గ్రామాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో మరో మావోయిస్టు అగ్రనేత దామోదర్ భార్య రజిత అలియాస్ మడివి కోసిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆమెతో పాటు ధని అనే దళసభ్యురాలు మరో ముగ్గురు ఉన్నారని ఆజాద్ పత్రికలకు లేఖ విడుదల చేశారు. పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టులకు ఎటువంటి హానీ తలపెట్టవద్దని, ఏదైనా జరిగితే అధికార పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. ఆజాద్ లేఖతో అధికార పార్టీ నేతల్లో అలజడి మొదలైంది. రజిత భర్త మావోయిస్టు నేత దామోదర్ ఆజాద్‌లు అధికార పార్టీ నేతల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ నేతలకు మావోయిస్టుల నుండి ఇబ్బందులు వస్తాయని స్థానిక నాయకులు మంత్రి, ప్రభుత్వ విఫ్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. మావోయిస్టు అగ్రనేత దామోదర్ భార్య కావడంతో స్థానిక నేతల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఆమెను అరెస్టును చూపించి కోర్టులో హాజరు పరచాలని లేదంటే ఈ ప్రాంతంలో అధికార పార్టీ నేతలకు ముప్పు తప్పదని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళిన నేపథ్యంలో గురువారం సాయంత్రం రజిత అరెస్టుకు సంబంధించిన విషయం మీడియా సమావేశంలో వెల్లడించారు. దీంతో స్థానిక టిఆర్ఎస్ నేతలు ఊపిరిపీల్చుకున్నారు.

### –మావోల పోస్టుమార్టం

తాజా ఘటనపై మావోయిస్టులు పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిసింది. డోకుపాడు గ్రామంలో ఉన్న రజిత స్థావరంపై పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకోవడం మావోయిస్టుల్లో అంతర్మథనం మొదలైంది. అసలేం జరిగింది అన్న కోణంలో విచారణ సాగిస్తున్నట్లు వినికిడి. అత్యంత దండకారణ్య ప్రాంతంలో అనారోగ్యం కారణంగా తలదాచుకున్న రజిత సమాచారం పోలీసులకు ఎలా చిక్కింది అన్న దానిపై లోతైన విచారణ చేస్తున్నారు. ఇప్పటికే ఆ దిశగా మావోయిస్టు అగ్రనేతలు ఆజాద్ దామోదర్‌లు గ్రామస్తుల నుండి వివరాలు సేకరిస్తున్నట్లు వినికిడి. ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకే పోలీసులు మూకుమ్మడిగా గ్రామంపై దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. మావోయిస్టు పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనే రజిత అనేక ఎన్‌కౌంటర్‌ల నుండి తప్పించుకుందని, పెసర్లపాడు అటవీ ప్రాంతంలో మధు నేతృత్వంలో మావోయిస్టులు సమావేశం అయారన్న పక్క సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మిలీషియా సభ్యులు మృతిచెందారు. ఆ సమయంలోను రజిత తృటీలో తప్పించుకుంది. తాజాగా పోలీసులకు చిక్కింది. రజిత అరెస్టు విషయంపై పోలీసులు ఎట్టకేలకు స్పందించడంతో అధికార పార్టీ నేతలు మావోయిస్టులు ఊపిరిపీల్చుకున్నారు.

### –మీడియా సమావేశంలో ఎస్పీ వినీత్ వెల్లడి ..

ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న చర్ల ఎల్‌వోఎస్ కమాండర్ రజిత అరెస్టును పోలీసులు ధృవీకరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమె అరెస్టు సంబంధించిన విషయాలను బుధవారం సాయంత్రం మీడియా సమావేశంలో వెల్లడించారు. రజితపై 81 కేసులు ఉన్నట్లు తెలిపారు. మరో దళ సభ్యురాలు ధని సైతం అరెస్టు చూపించారు. దీంతో గత 24 గంటల ఉత్కంఠకు తెరపడింది.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్

**ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 8**

పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలని జిల్లా రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రూ.1కోటి 27లక్షల 14వేల 732 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు గొప్పవరమని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. చెక్కులు అందుకుంటున్న ఆడపడుచుల్లో సంతోషం, ముఖంలో వెలుగులు నింపుకొని ఆనందం వ్యక్తం చేసు్తన్నారని, ముఖ్యమంత్రి చల్లగా ఉండాలని దీవిస్తున్నారని పేర్కొన్నారు. రూ.51వేల నుండి ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆ తర్వాత రూ.75వేలు, ఆతర్వాత రూ.1,16,000లకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ పేదవారికి ఆడబిడ్డ భారం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంతో బాల్య వివాహాలు, ఆడబిడ్డ భారం అనే ఆలోచనలు దూరం అయ్యాయన్నారు. గత 4 సంవత్సరాల్లో ఖమ్మం పట్టణ పరిధిలో 5,724 మందికి రూ.53కోట్ల 83లక్షల 76వేల రూపాయలను, ఖమ్మం నియోజకవర్గంలో 7,229 మందికి రూ.70కోట్ల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో కూడా పథకాన్ని అమలు చేసినట్లు మంత్రి లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు అందజేసి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువకు తీసుకెళ్లారని కలెక్టర్ తెలిపారు. చెక్కుల పంపిణీ అనంతరం మంత్రి, కలెక్టర్లు లబ్దిదారులో కలిసి సహపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మంఅర్బన్ తహశీల్దార్ శైలజ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అంగట్లో 40 రోజుల పసికందు

పోషించలేక విక్రయించిన వ్యవహారం మండలంలోని కోయగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అంతరక్షింలో సైతం పరిశోధనలు చేస్తున్న యుగంలో ఆడపిల్లల విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. అంగట్లో సరుకుగా ఆడపిల్లల విక్రయం కొనసాగుతూనే ఉంది. పోషించేందుకు భారం కావడంతో విక్రయాలకు పాల్పడుతున్న వారు కొందరు కాగా ఆడపిల్ల పుట్టిందని చెత్తబుట్టలో పడవేసే వారు కొందరు... పురిట్లోనే చిదుమేసేవారు మరికొందరు... అటువంటి సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఐసీడీఎస్ అధికారులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన బానోత్ లచ్చాకు మొదటి భార్యకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన అనురాధను రెండో వివాహం చేసుకున్నాడు. రెండోభార్యకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మొత్తం ఐదుగురు సంతానం కావడంతో కూలి పనులు చేస్తూ వారిని పోషించలేని భారంతో సింగభూపాలెం గ్రామానికి చెందిన సంతానం లేని కుటుంబానికి ఈ 40 రోజుల పసికందుని విక్రయించాడు. గతంలో సైతం మొదటి భార్య సుశీల కుమార్తె 14 సంవత్సరాల వయస్సు ఉన్న కుసుమకుమారిని 30 ఏళ్ల వికలాంగుడికి ఇచ్చి బాల్య వివాహం జరిపిస్తుండగా విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ టీచర్ ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వివాహాన్ని అడ్డుకొని చైల్డ్ వెల్ఫేర్ హోంకు తరలించి ఆ బాలికను వారి సంరక్షణలో చదివిస్తున్నారు. ఆ పాప ఇప్పుడు ములకలపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తుంది. అయినా తీరు మార్చుకోని లచ్చా తన చిన్న కుమార్తెను విక్రయించాడు. పోషణ మాసంలో భాగంగా ఈ నెల ఒకటో తేదీన అంగన్‌వాడీ టీచర్ సావిత్రి గృహ సందర్శనకు వెళ్లగా పసికందు కనిపించకపోవడంతో తన పై అధికారులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న అధికారులు వారం రోజులుగా విచారణ జరుగుతున్నప్పటికీ విషయం గురువారం పోలీసులను ఆశ్రయించడంతో బయటికొచ్చింది. పోలీస్ స్టేషన్‌లో విచారించగా సింగబూపాలెం గ్రామానికి చెందని సంతానం లేని కుటుంబానికి తన బిడ్డను విక్రయించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ ఎస్‌డబ్ల్యూ శేషు, సర్పంచ్ కంగాల చంద్రకళ, ఎస్సై తిరుపతి, సూపర్‌వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదరిశ నాగార్జున, అంగన్‌వాడీ టీచర్ సావిత్రి, అనురాధ, ఏఎన్ఎం రాధ, ఆశా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని సాంబశివరావు

**చేసిన వృత్తి ప్రదవులు :** 3 సంవత్సరాలు విశాలాంధ్ర సబ్ ఎడిటర్, సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శిగా 1986 వరకు పని చేశారు. రెండు పర్యాయాలు సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా 2005 నుంచి 2009 వరకు పనిచేశారు. కొత్తగూడెం ఎంపీపీగా 1987 నుంచి 1992 వరకు, 1999, 2004లో సుజాతనగర్ అసెంబ్లీ స్థానం నుంచిపోటీ చేసి స్వల్ప మెజార్టితో ఓడిపోయారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి మంత్రి వనమా వెంకటేశ్వరరావుపై గెలుపొందారు. తిరిగి 2014లో కొత్తగూడెం అసెంబ్లీ నుంచి ఓటీ చేసి ఓడిపోయారు.

**ప్రత్యేక ఘట్టాలు:** 140 వేల ఎకరాల్లో నిక్షిప్తమైన బయ్యారం ఉక్కు అక్రమంగా తరలిస్తున్న క్రమంలో అసెంబ్లీలో లేవనెత్తి అడ్డుకోవడంలో ప్రధాన పాత్ర పోషించారు. కార్మిక, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాటాలను సాగిస్తున్న క్రమంలో మూడుసార్లు అరెస్టు అయి జైలు జీవితం గడిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 500 కిలో మీటర్లు పాదయాత్ర నిర్వహించి సీపీఐ శ్రేణులతో పాటు ప్రజలను తెలంగాణ ఉద్యమంవైపు నడిపించారు. అనేక భూపోరాటాల్లో పాల్గొని ఇం డ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు, సాగభూమిని పంపిణీ చేశారు. కొత్తగూడెంలో అనేక ప్రజా, కార్మిక సంఘాలను నిర్మాణం చేసి చైతన్యపర్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులుగా రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్నారు.

# చర్యలు శూన్యమేనా.?

భావిస్తున్న కొందరు అధికారులు ఆ సన్నబియ్యాన్ని నల్లబజార్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా గోప్యంగా జరుగుతున్నా గుట్టురట్టైతే అసలు సూత్రధారులెవరు, పాత్రధారులెవరు... ఇంత దర్జాగా తరలించడానికి కారణాలు ఏమిటో అన్ని బహిర్గతం అవుతాయి. పాల్వం చలోని గురుకుల బాలుర కళాశాలలో ప్రిన్సిపాల్ కనుసన్నల్లో సన్నబియ్యం బయటికి తరలించిన సంఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. కానీ ఉన్నతాధికారులు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు. ప్రస్తుత పరిణామాలను బట్టి చర్యలు శూన్యమేనా.? అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు విచారణకు వచ్చిన వారు తమ నివేదికల్లో ఏం రాశారో... ఉన్నతాధికారులకు ఏమని సమర్పించారో తెలియదు కానీ పై అధికారులు మాత్రం మొద్దునిద్ర వహిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. బియ్యం పక్కదారి పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. అదేరోజు నాగారం గ్రామంలో రేషన్‌బియ్యం తరలిస్తుండగా పట్టుకునన అధికారులు వెంటనే చర్యలు తీసుకున్నారు. కానీ గురుకులంలో జరిగిన సంఘటనపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక ప్రిన్సిపాల్ హస్తం ఉండే ఉంటుందని పలువురు చెప్తున్నారు. అయితే విచారణకు వచ్చిన అధికారులు ఆమ్యామ్యాలకు పాల్పడ్డారా లేదా... వారి ఉన్నతాధికారులకు ముడుపులు ముట్టాయో తెలియదు కానీ విచారణ మాత్రం నత్త కన్నా మరీ మెల్లగా నడుస్తోందని చెప్తున్నారు.

### – విచారణలో ఈ అంశాలు పొందుపర్చారా.?

పిల్లలకు కట్టెల పొయ్యిమీద కాకుండా గ్యాస్‌పైనే వంట చేసి వడ్డించాలనేది ప్రభుత్వం నిబంధన ఉంది. కానీ మొత్తం 19 సిలిండర్లు ఉండాలి. కానీ ఇప్పుడు 8 లేక 9 మాత్రమే ఉన్నాయి. మిగిలిన సిలిండర్లు ఎటెల్లిపోయాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే సిలిండర్లు మాయమవుతున్నాయన్న విషయాన్ని అడిగితే వంటవాళ్లు కూడా చెప్పడం లేదు. సిలిండర్లను కూడా అమ్ముకుంటున్నారు. అయితే టెండర్ కూడా ఇప్పుడు ఉన్న వంట మాస్టర్ పేరు మీదనే రాశారు. అతనే బినామీగా ఉన్నాడు. మెయింటినెన్స్ మొత్తం వీళ్లు చూసుకుంటున్నారు. పేరు మాత్రం ఒకరిది... హాస్టల్‌లో ఒక రోజు బోండా వేసినా... ఒకరోజు ఇడ్లీ చేసినా.. ఒకరోజు పూరీలు చేసినా ఒక సిలిండర్ చొప్పున గ్యాస్ కాలిపోయేది. కట్టెల పొయ్యి వేయకూడదు. గ్యాస్‌పైనే వంట చేయాలి. జిల్లా యంత్రాంగం మొత్తం నా చేతులోనే ఉందనే అహంతోనే ప్రిన్సిపాల్ అలా చేస్తున్నాడు. గ్యాస్‌ను మాత్రం బయటికి అమ్మేస్తున్నారు. అయినా ప్రభుత్వం నంబర్‌వన్ బియ్యం సరఫరా చేస్తుంటే పాడైపోయిన బియ్యం అయిన ఎలా చెప్తారు. ప్రిన్సిపాల్, బినామీ కాంట్రాక్టర్ ఇద్దరు కుమ్మక్కై రాత్రి సమయంలో ఈ దందా చేస్తున్నారు. గతంలో ఉన్న కాంట్రాక్టర్‌ను తొలగించి బినామీతో చేస్తున్నారు. అధికారులకు ఈ విషయంలో లక్ష రూపాయలు ముడుపులు కూడా ముట్టినట్లు అనుమానాలు వస్తున్నాయి. కాంట్రాక్టర్ తప్పు చేసినా, వంటవారు తప్పు చేసినా కాంట్రాక్టర్‌పైనే పడుతుంది. కాంట్రాక్టర్ కిందనే వర్కర్లు పనిచేస్తుంటారు. వర్కర్ ఏ తప్పు చేసినా అది కాంట్రాక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. అప్పుడు వర్కర్‌ని తొలగించి కాంట్రాక్టు రద్దు చేయాలి. ఆటోలో పట్టుకున్న బియ్యంతో పాటు సదరు వ్యక్తి ఇంట్లో ఆరేడు బస్తాలు ఉన్నాయి. రాత్రి సమయంలో సిట్టింగ్ చేసే వారు. వారి మద్యానికి డబ్బులు లేకపోతే సిబ్బంది చిన్నచిన్న సామాన్లు అమ్ముకొని వచ్చిన డబ్బులతో తిని తాగేవారు. 19 సిలిండర్లు ఉండాలి. కానీ 8 మాత్రమే ఉన్నాయి. స్క్రాబ్ కూడా చాలా వరకు అమ్మేశారు. గతంలో పనిచేసిన అసిస్టెంట్ కేర్ టేకర్ కూడా చనిపోయాడు. కానీ ఇప్పుడు వచ్చిన అసిస్టెంట్ కేర్ టేకర్‌పైనే నెపం వేస్తున్నారు. కానీ క్యాంపస్‌లో దొంగలు వేరే ఉన్నాయి. సాయంకాలం అయిందంటే మద్యం తాగేందుకు ఏదో ఒకటి అమ్ముకుంటూ తాగుతున్నారు.

### – బియ్యం మాయంలో హస్తం ఎవరిది.?

గురుకులంలో బియ్యం మాయం చేసిన సంఘటనలో హస్తం ఎవరిదో అధికారుల విచా రణలో తేటతెల్లమైనా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఎవరైనా రేషన్ బియ్యం తరలించినా, అక్రమ రవాణా చేసినా పక్కా సమాచారంతో పట్టుకొని వెంటనే శాఖాపరంగా చర్యలు తీసుకునే అధికారులు... రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన గురుకులం బియ్యం సంఘటనపై ఎందుకు ఇంత జాప్యం చేస్తున్నారో తెలియడం లేదు. బియ్యం మాయం చేస్తున్న సంఘటనపై అసలు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని, అసలు చర్యలు తీసుకుంటారో లేదోననని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దొంగ వచ్చాడంటే తన చేతికి ఏది అందితే అది ఎత్తుకెళ్తాడు... ఒకసారి వచ్చిన వాడు మరోసారి కూడా వచ్చే ఛాన్స్ ఉంటుంది... కానీ తనకు లాభం లేకపోతే దొంగతనం కూడా చేయడు అన్నది ఎంత వాస్తవమో... బియ్యం మాయం చేసిన వారు బియ్యంతోనే సరిపెట్టుకోకుండా ఇంకేమైనా అమ్ముకుంటున్నారా... కేవలం బియ్యం అమ్ముకుంటున్నారనే విషయాన్ని బహిర్గతం చేసి అసలు విషయాన్ని బయటికి రాకుండా చూస్తున్నారా అన్నట్లు అనుమానాలు లేకపోలేదు.

### – నివేదికలు అందించాం : ఆర్‌సీవో ఖమ్మం

ఉన్నతాధికారులకు నివేదికలు అందించాం. మా పని ఉన్నతాధికారులకు నివేదికలు ఇవ్వాల్సిందే. ఉన్నతాధికారులు ఏ చర్యలు తీసుకుంటారో మాకు తెలియదు. రిపోర్టులో కూడా పూర్తి విచారణ చేసిన వివరాలను పొందుపర్చాము. తుది నిర్ణయం ఉన్నతాధికారులే తీసుకుంటారు.

### – శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం: సివిల్ డీటీ సోయం కృష్ణ

ఈ విషయంపై నిన్న విచారణ చేపట్టాం. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రేపటికల్లా చర్యలు తీసుకుంటాం. వందశాతం చర్యలు ఉంటాయి.

### – పేద విద్యార్థుల నోటికాడి కూడు కాజేస్తున్నారు: క్రాంతికుమార్, ఏఐవైఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ

వసతి గృహాల్లో ఉన్న పందికొక్కులు పేద విద్యార్థుల నోటికాడి కూడు కాజేస్తున్నారు. అసలు పిల్లలకు కడుపునిండా తిండి పెడుతున్నారో లేదో అనే అనుమానాలు వస్తున్నాయి. ఇంత పెద్ద సంఘటన జరిగినా అధికారులు స్పందించకపోవడం ఏంటో అర్థం కావడం లేదు. ఈ విషయంలో ఎంత పెద్దవారు ఉన్నా సరే వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనపై చర్యలు తీసుకోకపోతే తమ సంఘం తరపున ఉద్యమిస్తాం. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో తెలిసినా అధికారులు ఎందుకు మొద్దునిద్ర వహిస్తున్నారో అర్థం కావడం లేదు. బియ్యం మాయలో హస్తం ఎవరిదో పూర్తి విచారణ చేసి అసలైన దోషులను శిక్షించాలి.

# చెక్‌బౌన్స్ కేసులో వ్యక్తికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
చెక్‌బౌన్స్ కేసులో వ్యక్తికి ఆరు నెలలు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దసాని నీలిమ తీర్పు చెప్పారు. కొత్తగూడెం రామాటాకీస్‌కు చెంగిన సంగం రంజిత్‌కుమార్‌కు పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి నల్లబెల్లి రాంబాబు 2012 జనవరి 15న రూ.3 లక్షలు అప్పుగా తీసుకొని ప్రాంసరీనోటు రాయించి ఇచ్చాడు. డబ్బులు ఎన్నిసార్లు డిమాండ్ చేసినప్పటికీ ఇవ్వకుండా 2013 జూలై 27న రూ.2 లక్షలకు రాంబాబు తన ఖాతా నుంచి రంజిత్‌కుమార్‌కు చెక్కు ఇచ్చాడు. ఆచెక్కును తన ఖాతాలో వేసుకునేందుకు వెళ్లగా సదరు వ్యక్తి ఖాతాలో సరిపడా నగదు లేకపోవడంతో చెక్‌బౌన్స్ అయింది. రంజిత్‌కుమార్ తన లాయర్‌తో లీగల్ నోటీసు ఇచ్చినప్పటికీ డబ్బులు చెల్లించనందున కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టులో సాక్షుల విచారణ అనంతరం రాంబాబుపై నేరం రుజువైందని కోర్టు భావించి ఆరు నెలలు జైలుశిక్షతో రూ.2 లక్షల చెక్ అకౌంట్‌కు గాను రూ.4 లక్షలు నష్టపరిహారం చెల్లించా లని కోర్టు తీర్పు చెప్పింది. ఫిర్యాదు దారు తరపున న్యాయవాది అరికల రవికుమార్ వాదించారు.

# శివసాయి గణేష్‌ఉత్సవ కమిటీ కుంకుమ పూజ



*ఖమ్మంరూరల్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*
గణేష్ నవరాత్రుల సందర్భంగా ఖమ్మంరూరల్ వరంగల్ క్రాస్‌రోడ్డులో శివసాయి గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం సిపిఐ వరంగల్ క్రాస్‌రోడ్డు సెక్రటరీ వెంపటి సురేందర్ ఆధ్వర్యంలో కుంకుమపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండపానికి ఇరువైపులా



బారులుతీరి కూర్చుని కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు కుంకుమ పూజకు కావల్సిన ఏర్పాట్లను చూసి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంపటి కృష్ణమూర్తి, కమలమ్మ దంపతులు కూర్చుని కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో జరిపించారు. శివసాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, స్వామి, వీరయ్య, నాగేశ్వరరావు వేణుకృష్ణ, మనోజ్, రమేష్, అనిల్, వెంకటేశ్వర్లు, సురేందర్, సాయి పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించారు.

# సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులుగా జమ్ముల, కొండపర్తి

*చింతకాని, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*
ఈ నెల 4,5,6,7వ తేదీలలో హైదరాబాదులోని శంషాబాద్‌లో 4రోజుల పాటు జరిగిన సీపీఐ రాష్ట్ర 3వ మహాసభల్లో రాష్ట్ర సమితి సభ్యులుగా నాగిలిగొండ గ్రామానికి చెందిన జమ్ముల జితేందర్‌రెడ్డి, రాఘవపురం గ్రామానికి చెందిన కొండపర్తి, గోవిందరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జమ్ముల జితేందర్‌రెడ్డి గతంలో ఏఐఎస్ఎఫ్ ద్వారా రాజకీయ రంగంలో ప్రవేశించి 1985లో ఏఐఎస్‌ఎఫ్‌చింతకాని మండల కార్యదర్శిగా 1983నుండి ఇప్పటివరకు ఆ పార్టీ జిల్లా సమితి సభ్యునిగా 2000 సెప్టెంబర్ నుండి 2007





వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సంఘం కార్యదర్శిగా 2001 నుంచి 204వరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా 2001నుండి 2016 వరకు జాతీయ సమితి సభ్యునిగా 2001 నుండి ఇప్పటివరకు జిల్లా కార్యవరగ సభ్యులుగా కొనసాగుతున్నారు. అదే విధంగా కొండపర్తి గోవిందరావు 1991 నుంచిఇప్పటివరకు పార్టీ బలోపేతం చసి పంచాయితీ సర్పంచులను, ఎంపీటీసీలను గెలిపించిన చరిత్ర ఉంది. గ్రామపంచాయితీలో సీపీఐ కార్యకర్తగా ప్రస్తానం మొదలుపెట్టిన కొండపర్తి సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి నుంచి ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చింతకాని మండలం కార్యదర్శి సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా ప్రస్తుతం చింతకాని మండలం రాఘవపురం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా పనిచేస్తున్నారు. మండలం నుంచి జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావులు,రాష్ట్ర సమితిలో చోటుదక్కటం, చింతకాని సీపీఐ మండల కమిటీ, పలువురు రాజకీయ మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

## జిల్లా పీఆర్టీయు

## అధ్యక్షులు మోతుకూరి మదు



*చింతకాని, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*
ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని జిల్లా పీఆర్టీయు అధ్యక్షులు మోతుకూరి మధు డిమాండ్ చేశారు. ఆయన మండల పరిధిలోని రామకృష్ణపురం, గాంధీనగర్, నామవరం, తిరుమలాపురం, తిమ్మినేనిపాలెం, సీతంపేట, చిన్నమండవ, పందిళ్ళపల్లి, జగన్నాధపురం, పాఠశాలల్లో పీఆర్టీయు క్యాంపింగ్ బాగంగా పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... దసరా సెలవుల్లో పదోన్నతులు బదిలీలు చేపట్టకపోతే పీఆర్టీయు ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. పీఆర్టీయు ఉపాధ్యాయ సమస్యల మీద నిరంతరం పోరాడుతుందని, అవసరమైతే కలిపివచ్చే సంఘాలతో కలిసి ప్రభుత్వంపై పోరాటం నిర్వహిస్తామని ఆయనతెలిపారు. పీఆర్సీవిషయంలో ప్రభుత్వం పిఆర్టీయుతో చర్చలు జరిపి మాత్రమే పీఆర్సీ నిఅన్‌లైన్‌చేసిందని ఆయన తెలిపారు. పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉపాధ్యాయులు , విద్యార్దులు శుభ్రం చేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఒకవైపు నిర్మాణాత్మక సూచనలు ఇస్తానని,ఇంకొక వైపు అవసరమైతే ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. ప్రాథమిక ఉన్నత విద్యను బలోపేతం చేసుకోవాల్సి న అవసరం ప్రతి ఒక ఉపాధ్యాయుడు పైన ఉందని, అందుకు ఉపాధ్యాయులు అందరూ కూడా ప్రభుత్వం పాఠశాలను పరిరక్షించుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫాంతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు ఇంకా అందించలేదని వాటిని అందించవల్సి న అవసరం ఉందని ఆయనతెలిపారు. పీఆర్టీయు బలోపేతం అయితేనే ప్రభుత్వం మెడలు వంచుతుందని ఆయన తెలిపారు. పీఆర్టీయు రాష్ట్రనాయకుడు సిరిపురపు వెంకటరమణరావు, మండల నాయకులు రెహమాన్ ఉద్దీన్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ అహ్మద్, శాంతయ్య, సురేష్‌కుమార్, శివనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



మండలంలోని గోల్యా తండా పంచాయతీ పరిధిలోని ఏ కాలనితండాలో వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కాలనితండాకు చెందిన తేజావత్ హూస్సేన్ (36) తనకు ఉన్న భూమితో పాటు మరి కొంత కౌలుకు తీసుకొని పత్తి చెను వేశాడు. పత్తి పంట ఆశజనకంగా లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాదని మనస్థాపానికి చెంది మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య నీలా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు కలరు.

# ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి

*బోనకల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*



బోనకల్‌లోని సీపీఎం పార్టీ ఆఫీస్ నందు విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన ఖమ్మం పట్టణ వాసి సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, రామకృష్ణ, ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు భారంగా మోపిన విద్యుత్ చార్జీలకి వ్యతిరేకంగా హైదరాబాదులో నిర్వహించిన సీపీఎం పార్టీ ఉద్యమంలో ఖమ్మం జిల్లా వాసి సీపీఎం పార్టీ నాయకుడు సత్తెనపల్లి రామకృష్ణ మరణించడం జరిగింది. ఆరోజు నుంచి ఇప్పటివరకు విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు భయపడ్డాయని మాట్లాడినారు. సీపీఎం పార్టీ బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సత్తెనపల్లి రామకృష్ణ మరణించి ఈ నాటికి 22సంవత్స రాలు అవుతున్నది. ఆయన ఉద్యమం మనందరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యులు గుగులోతు పంతులు, గుగులోతు నరేష్, తెల్లాకుల శ్రీనివాస్, పార్టీ నాయకులు ఉప్పర శ్రీనివాస్, మచ్చ గురవయ్య, ముళ్ళపాటి కుమారం పాల్గొన్నారు.

# గ్రామంలోని విద్యుత్ సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం

*బోనకల్, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :*
బోనకల్ గ్రామంలో గత కొంత కాలంగా విద్యుత్ సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నందున గ్రామంలోని అఖిలపక్ష నాయకులు విద్యుత్ ఏఇ ఉమామహేశ్వరరావుని కలిసి గ్రామంలోని లోవోల్టేజ్ సమస్యని పరిష్కరించాలని, అదే విధంగా మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని డ్యామేజ్ పోల్స్‌ని మార్చాలని గ్రామంలో కరెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇట్టి విషయమై సానుకూలంగా స్పందించిన ఏఇ నెల రోజులలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని వారం రోజుల్లో గ్రామం మొత్తం పర్యటించి సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తెల్లకుల శ్రీనివాసరావు, బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ గుగులోత్ రమేష్, ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవగౌడ్ పాల్గొన్నారు.




## పరిశుభ్రంగా గురుకులాలు

**-విజయవంతంగా సాగుతున్న స్వచ్ఛ గురుకుల ప్రోగ్రాం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ గురుకులం ప్రోగ్రాం విజయవంతంగా సాగుతుంది. ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్న ఈ ప్రోగ్రాంతో గురుకులాల్లో పరిశుభ్రతతో దర్శనమిస్తున్నాయి. భ్రదాచలం గిరిజన గురుకులంలో గత నాలుగు రోజులుగా స్వచ్ఛ గురుకులం ప్రోగ్రాం కొనసాగుతుంది. సెప్టెంబర్5న ఈ ప్రోగ్రాం ప్రారంభం కాగా ఈ నెల 11తో ముగియనుంది. స్వచ్ఛ గురుకులం ప్రోగ్రాంకు సంబంధించిన పోస్టర్‌లను భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఆవిష్కరించి ఈ ప్రోగ్రాం ప్రారంభించారు. భద్రాచలం గిరిజన గురుకులంలో తొలిరోజు బ్యాక్ గ్రౌండ్‌లో భాగంగా స్వచ్ఛ గురుకుల ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు. రెండవ రోజు తరగతి గదులు, డార్మెంటరీ హాల్స్, స్టోర్ రూం, స్టాఫ్ రూం, ప్రత్యేక గదులు, ప్రిన్సిపాల్ రూం, లేబరేటరీ రూమ్స్ శుభ్రపరిచారు. 3వ రోజు బాత్రూంలు, వాష్‌రూం, హ్యాండ్‌వాష్ ఏరియా, వాటర్ ట్యాంకులు శుభ్రపరిచారు. స్వచ్ఛ గురుకులం ప్రోగ్రాంలో నాలుగో రోజు గురువారం పేరెంట్ అసోసియేషన్ భాగస్వాములై పారిశుద్ధ్య చర్యల్లో పాల్గొన్నారు. వంట గదిలో శుభ్రం చేయడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో, అదేవిధంగా ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల స్టాఫ్, బాలికలు తదితరులు ఈ స్వచ్ఛ గురుకులంలో పాల్గొంటూ గురుకుల ప్రాంగణాన్ని శోభయమానంగా తీర్చిదిద్దుతున్నారు.

## మానవత్వం చాటుకున్న యువకులు

**-11వ సారి రక్తదానం చేసిన అరుణ్‌కుమార్, చినబాబు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

ఇరవండి గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి బైక్ మీద వస్తుండగా అదుపు తప్పి కింద పడిపోయిన వెంటనే భద్రాచలం దేవరాజు హాస్పిటల్‌కి తీసుకువెళ్లారు. రమేష్‌కి గట్టిగా దెబ్బలు తగలడంతో ఆపరేషన్ చేయాలని డాక్టర్ చెప్పారు. ఏ పాజిటివ్ రక్తం కావాలి అనగానే అరుణ్ కుమార్, చినబాబు వెంటనే స్పందించి రక్తం ఇచ్చారు. రక్తదాతకి రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అరుణ్ ఇలా ఎవరికీ ఆపద వచ్చినా వెంటనే స్పందించి రక్తదానం చేస్తూ ఆదుకుంటాడు. ఇప్పటికీ 11 మందికి రక్తదానం చేశారు. ఆయన సేవకు పలువురు మండల ప్రజలు ప్రశంసలు ఆందజేశారు.



# పాలకుల దోపిడీ విధానాలను తిప్పికొట్టాలి

**-సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంద మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

చర్ల, ప్రభాతవార్త :



పాలకులు చేస్తున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీ ఆవరణలో గురువారం ఆ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. పాలకుల దగాకోర్ విధానాలు చేస్తూ పేదల నడ్డివిరుస్తున్నారని, దోపిడి ప్రభుత్వాలకు ఓడించేందుకు ప్రజలు పోరాడాలని అన్నారు. దోపిడీ సమాజాన్ని నిర్మించి సమ సమాజమే నిర్మాణ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. మండలంలో ప్రజా సమస్యల పోరాటానికి పార్టీ కృషిచేయాలని అన్నారు. తాలిపేరు ప్రాజెక్టుపై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి 24 గిరిజన గ్రామాలలో 8వేల ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, చర్లలో సీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్‌సెంటర్) ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చర్ల మండల కమిటీని ఎన్నుకున్నారు.

**-మండల కార్యదర్శిగా కొండా చరణ్**



సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద మండల కార్యదర్శిగా కొండాచరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో మరో 8 మందికి చోటు కల్పించారు. పాలెం చుక్కయ్య, నక్కా వెంకట్, మొసలి సతీష్, తన్నీరు లక్ష్మీ, కొండా కౌశిక్, పాముల సాంబ, రేగా ఆంధ్రయ్యలు ఉన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి పార్టీ రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం, జిల్లా నాయకులు రామన్న, కెచ్చెల కల్పన, గౌస్‌పాషా, సాయన్న, లక్ష్మీ, నాని, కొమరం రాములు, రాజు, జానకమ్మ, శ్యాం, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## 108 ప్రసాదాలతో గణపయ్యకు నైవేద్యం

**-విజయ గనపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు**

చర్ల ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలోని పద్మశాలి బజార్‌లో వెలసిన శ్రీ విజయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజైన గురువారం సాయంత్రం గణపయ్యకు 108 ప్రసాదాలతో అర్చక స్వామి కార్తికేయ శర్మ విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు బొజ్జా సాయి ప్రశాంత్, టెంట్‌హౌస్ శ్రీణు, శెశెట్టి రాజా, బండారి భరణి కుమార్, చిన్నారి, చిట్టిమళ్ల శేషు, మీసాల సాయి, పొలూరి శ్రీను, పొలూరి రమేష్, రాజేష్, విగ్రహ దాత రౌతు నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.



## వెళ్ళి మళ్ళీ రావయ్యా గణేషా ..

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వినాయక నిమజ్జన కార్యక్రమం పర్ణశాల గోదావరి వద్ద పలు గ్రామాల్లో కొలువైన వినాయకుళ్లను ఊరేగింపుగా తీసుకుని వచ్చి గురువారం గోదావరిలో నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని కే.లక్ష్మీపురం గ్రామంలో మండపంలో కొలువై నవరాత్రులు ముగించుకుని గణపతి స్వామి ఊరేగింపుగా బయలుదేరి ఆటపాటలతో పిల్లలు, పెద్దలు గణపతి ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. సమీప పర్ణశాల గ్రామంలో గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నంది సీతారాములు, సత్యం, గందసిరి వెంకన్న, అనంతుల సత్యనారాయణ, రమేష్, కనుబుద్ది శ్రీను, కనుబుద్ది దేవా, బిల్లా సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**-రేగుబల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమం**

గణేష్ నవరాత్రి సందర్భంగా డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి అంబేద్కర్‌నగర్‌లో గణేష్ నవరాత్రుల పూర్తి అయ్యి గణేష్ నిమజ్జనం సందర్భంగా స్థానిక సర్పంచ్ పూజారి మోహన్‌రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ భద్రాచలం నియోజకవర్గ కో.ఆర్డినేటర్ అలవాల రాజాపెరియర్ మాట్లాడుతూ .. పేదల సంక్షేమం కోసం ఏర్పడ్డ తెలంగాణలో మరింద పేదలుగా మారుతున్నారే తప్ప పేదల అభివృద్ధి సంక్షేమ పథకాలు సమానంగా అందడం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ళను అర్హులైన పేదలకు ఇచ్చి ఆదుకోవాలని, ఉంటానికి ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి పేదల ఇళ్ల స్థలాల కోసం ఇంటి కోసం అనేక దఫాలు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి ధరఖాస్తులు ఇచ్చిన ఇప్పటివరకు ఒక్క సెంటు భూమి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకుని, కబ్జా చేసుకుని రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్న వారి వద్దనున్నటువంటి భూమిని స్వాధీన పరుచుకుని నిరుపేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంఎస్‌పీ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం చేపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ బొక్క రాంబాబు, మహిళా సమైఖ్య నాయకులు చీరాల పార్వతి, తరిణి కళ్యాణి, మేకల లత, రమాదేవీ, దుర్గ, లతితరులు పాల్గొన్నారు.



# దేశ రాజకీయాల్లో ప్రకంపనాలు సృష్టించనున్న రాహుల్ భారత్ జోడో యాత్ర

## సంఘీభావ పాదయాత్రలో మల్లు నందిని



మధిర, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో సర్వ భౌమత్వారాన్ని ఐక్యతను పునర్ నిర్మించే దిశగా కాంగ్రెస్ పార్టీ నేత ఎంపీ రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో పాదయాత్ర దేశ రాజకీయాల్లో ప్రకంపనాలు సృష్టించనున్నదని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పేర్కొన్నారు. గురువారం మధిర,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్‌వేమిరెడ్డి, సుధాకర్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు ఆధ్వర్యంలో శ్రేణులు మధిర పట్టణం నుండి ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామం వరకు భారత్ జూడో పాదయాత్రకు మద్దతుగా సంగీభావంగా నిర్వహించిన పాదయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ వ్యక్తుల ఆదీనంలోకి పోవడంతో దేశ భవిష్యత్తు మరో మారు ఈస్ట్ ఇండియా కంపెనీ వలె కార్పొరేట్ శక్తుల గుప్పెట్లోకి మారనున్నదని అన్నారు. దేశంలో నానాటికి మత విద్వేషాలు పెరిగిపోతున్నాయని, పేద ప్రజలు జీవించడమే కష్టతరంగా మారిందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నదని నందిని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక పరిస్థితి అప్పులలో అభివృద్ధి దిశగా పయనిస్తున్నదని, ఇది దేశ భవిష్యత్తుకు చేటుగా మారనున్నదని అన్నారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న విధానాలు రాజ్యాంగ వ్యతిరేక చర్యలు ముమ్మాటికి నష్టంగా పరిణమిస్తాయని అన్నారు. దేశంలో నెలకొన్న సమస్యలను ప్రజలకు తెలియజేస్తూ రాజ్యాంగ స్ఫూర్తి ద్వారా దేశాన్ని కాపాడుకునే దిశగా ప్రజలను ఐక్యం చేసూనత యువనేత రాహుల్‌గాంధీ భారత్ జూడో పాదయాత్రను చేపట్టారని అన్నారు. దేశంలో పెరిగిపోతున్న అరాచక విధానాలను అరికట్టే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉన్నదని ఈ యాత్ర ద్వారా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజలకు ఐక్యం చేసే దిశగా సాగనున్నదని ఆమె పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పాలన అందించే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉన్నదని ఈ లక్ష్య సాదనకు పార్టీ శ్రేణులు నాయకులు ఐకమత్యంతో ముందుకు సాగవల్సి న అవసరం ఉన్నదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర, ఎర్రుపాలెం మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కూనంనేని ఎంపిక పట్ల హర్షం

మధిర, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కొత్తగూడెం మాజీ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ఎన్నిక కావడం పట్ల సీపీఐ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీపీఐ పార్టీ జిల్లా కార్యవరనగ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణిలు మాట్లాడుతూ.... కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అనుసరిస్తూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు ప్రజా ఉద్యమాల నిర్వహించిన నాయకుడు కూనంనేని అన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటంలో కీలకపాత్ర నిర్వహించారన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న నాయకుడు కూనంనేని సాంబశివరావు పార్టీ రాష్ట్ర బాధ్యతలను చేపట్టడం ద్వారా రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమానికి పార్టీ బలోపేతానికి కృషి జరిగిన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, చావా మురళి, మండల కార్యవర్గ సభ్యులు, మంగళగిరి రామానుజం, ఊట్ల కామేశ్వరరావు, పంగా శేషగిరి అన్నవరపు సత్యనారాయణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వరరావు, రంగు నాగకృష్ణ, జల్లా బ్రమ్మం, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తలారి రమేష్, నాగేశ్వరరావు, మల్లారం, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మడుపల్లి లక్ష్మణ్‌తో పాటు మడుపల్లి శాఖ కార్యదర్శులు మందడపు రామారావు, సిరివేరు శ్రీను, ఆర్టీసీ ఈయూ రీజియన్ నాయకులు ఎమ్మార్సీ మధిర డిపో అధ్యక్షులు అబ్బాస్, కార్యదర్శి నాగుల్‌మీరా అభినందనలు తెలిపారు.

## సమాజంలో గురువు పాత్ర ఉన్నతమైనది

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :



ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని గురువారం విశ్రాంత ఉద్యోగుల భవనం నందు ఎర్రుపాలెం మండంలోని సీనియర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీపీ దేవరకొండ శిరీష మాట్లాడుతూ.... సమాజంలో గురువు యొక్క పాత్ర చాలా ఉన్నతమైనదని కీర్తించారు. అనంతరం ఎంఈవో ప్రబాకర్ మాట్లాడుతూ..... అంకితబావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజం ఎప్పుడూ గౌరవిస్తుందని సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ను కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహితలు ఎన్ వెంకటేశ్వరరావు, పి శ్రీను, ఎం అరుణకుమార్, ఎన్ వెంకయ్య, కె అప్పలరాజు, వి విజయలక్ష్మీ, సుబ్బరామరాజు, కరుణ, బాల మురళికృష్ణ, ఎం శ్రీనులను ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాంప్లెక్స హెడ్‌మాస్టర్‌లు బి మురళిమోహన్‌రావు, జి సంధ్యారాణి, జగదీష్, రత్నమ్మ, సంఘ బాధ్యులు ఎస్ సంగిరెడ్డి, బి నాగరాజు, పి బాలకృష్ణ, ఏ కోటేశ్వరరావు, బావసన్, వీరన్న, డి సత్యనారాయణరెడ్డి, బి రాజారావు, మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ భారత్ జోడ్ యాత్రకు సంఘీభావంగా మండల కాంగ్రెస్ పాదయాత్ర

### పాదయాత్రలో పాల్గొన్న అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

బోనకల్, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :



దేశం లో మతోన్మాదం విభజన రాజకీ యాలు, నిరుద్యోగ సమస్యలు పెరిగిన నిత్యావసర ధరలు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం రైతన్నల ఆక్రోశాలు తదితర సమస్యలను ఎండగడుతూ సెప్టెంబర్ 7నుంచి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని సంఘీభావంగా గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగులవంచ నుంచి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అబేద్కర్ గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఈ యాత్రను ప్రారంభించి నాయకులతో పాటు కలిసి నడిచారు. మల్లు నందని విక్రమార్క మాట్లాడుతూ.... ఈ భారత్ జోడో యాత్రలో భాగంగా రోజుకు 23కిలో మీటర్లు రాహుల్‌గాంధీ నడుస్తూ ఆయా రాష్ట్రాల్లో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర కొనసాగుతుందని ఆమె అన్నారు సీసీ కార్యదర్శి బందం నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా బద్రునాయక్, ఐఎన్టీయసీ మండల అధ్యక్షుడు మేకల శరత్, సేవాదళ్ మండల అధ్యక్షుడు చింతేటి సురేష్, సోషల్‌మీడియా కో ఆర్డినేటర్‌దేగల వేలాద్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు దారెల్లి రాకేష్, కొమ్మినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీసాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

బోనకల్, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త : బోనకల్ బోడ్రాయి సెంటర్‌లో శ్రీసాయి గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బోనకల్ సర్పంచ్ భూక్యా సైదానాయక్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యశ్వంత్, వంశీ, మోహన్, కారీనతక్, సుబాని, బడేమియా, దిలీప్, షారుక్‌ఖాన్, సైదులు, శివకృష్ణ, హరికృష్ణ, లక్ష్మణ్, దుర్గారావు, మహిళా భక్తులు విజయ, లీలావతి, గుర్గ, త్రివేణి, రమ్య, నాగమణి, నాగమ్మ, కృష్ణవేణి, కళావతి, రమ్య, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## మధిర సొసైటీలో రైతులకు రూ. 25లక్షల పంట రుణాలు పంపిణీ

మధిర, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :



మధిర సొసైటీ పరిధిలోని రైతులకు మంజూరైన పంటలో నాలను గురువారం సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ రైతులకు అందజేశారు. మొత్తం 25మంది రైతులకు రూ. 25లక్షలు రుణాల అందజేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. సకాలంలో క్రాప్ రుణాలు,ఎరువులు అందించడం జరుగుతోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మధిర, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : ఈ నెల 12న ఉదయం 11గంటలకు మధిర మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఆసరా పెన్షన్ల గుర్తింపు కార్డులు అందజేసిన చైర్ పర్సన్

మధిర, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :



మధిర మున్సిపాలిటీ పరిధజలో 4,13,14వ వార్డుల పరిధిలో లబ్దిదారులకు కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ల గుర్తింపు కార్డులను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన నిరుపేదలకు ఆసరా పెన్షన్ అందజేసి వారికి భరోసాతో పాటు వారి కుటుంబాల్లో ఆనందాలు నింపారని అన్నారు. పెన్షన్ల సర్టిఫికెట్‌తో పాటుగా లబ్దిదారులకు గుర్తింపు కార్డులను ఆమె అందజేశారు. కౌన్సిలర్‌లు బిక్కి అనిత, వంకాయలపాటి నాగేశ్వరరావు,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, టీఆర్ఎస్ నాయకులు కపిలవాయిజగన్మోహన్‌రావు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ విద్యార్ధిని అభినందించిన సర్పంచ్ ఉమ్మనేని బాబు

బోనకల్, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :



మండ లంలో గోవిందపురం (ఎల్ ) గ్రామానికి చెందిన విద్యార్ధిని సానియాకి నీట్‌లో 576మార్కులు సాదించింది. గోవిందపురం (ఎల్) గ్రామానికి చెందిన షేక్ అమీర్ సాహెబ్, షేక్ రెహనాబేగంల కుమారెనత షేక్ సానియాకు నీట్ 2022లో 576 మార్కులు వచ్చాయి. షేక్ సానియా 576మార్కులు సాదించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ ఉమ్మినేని బాబు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబు మాట్లాడుతూ.... ఇంకా ఉన్నత ర్యాంకులు సాధిస్తూ గ్రామానికి తల్లిదండ్రులకు మంచిపేరు ప్రఖ్యాతులు తేవాలని విద్యార్ధిని కోరారు.




## గణేష్ టెంపుల్‌లో జిల్లాజడ్జి పూజలు

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ కుటుంబ సమేతాంగా దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ఈవో సులోచన దంపతులు వారికి ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డివిజన్ పరిశీలకులు బేలసింగ్, ట్రస్టు బోర్డు చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, పల్లపోతు ప్రేంసాయి, పోలంపల్లి సురేందర్, రాధాకృష్ణశర్మ, అర్చకులు పాల్గొన్నారు.

## ముఖ్య పరిపాలనాధికారులుగా బాధ్యతల స్వీకరణ

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ప్రిన్సిపాల్ జిల్లా కోర్టులో ముఖ్య పరిపాలనాధికారిగా అనితావాణి, మొదటి అదనపు కోర్టులో వి.శైలజ ముఖ్య పరిపాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం బార్ అధ్యక్షుడు రాంప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు శరత్ షామీర్, భాగం మాధవరావు, కే.శ్రీధర్, మునిగడప వెంకటేశ్వర్లు, ఎండీ సాధిక్‌పాషా, ఆర్తీ మక్కడ్, న్యాయశాఖ ఉపాధ్యక్షుడు వల్లెంకొండ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ రామిశెట్టి రమేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## గణేషుడి చల్లని చూపు అందరిపై ఉండాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



గణేషుడి చల్లని చూపు అందరిపై ఉండాలని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కొలువుదీరిన విజయవిఘ్నేశ్వరుని ఆమె దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పవన్, జై, చంటి, సమీర్, బంటి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీజర్ బాక్స్ కోసం రూ. 50వేల వితరణ

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8*



తల్లాడ లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో రెండో ఫ్రీజర్ బాక్స్ కోసం వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి తన బార్య వెంకటరమణ పేరిట రూ. 50వేల వితరణగా అందజేసారు. దీనిని బెల్లంకొండ ఆంజనేయులు ప్రతిపాదించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ ట్రెజరర్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఆర్‌సి దారా శ్రీనివాసరావు, అద్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, డిసి పులబాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మాస్ లీడర్‌కే రాష్ట్ర సీపీఐ పగ్గాలు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

మాస్ లీడర్ పేరొందిన కూనంనేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా శంషాబాద్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన మహాసభలో ఎన్నికయ్యారు. జిల్లాకు చెందిన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోసిస్తున్నారు. జిల్లా నుంచి రాష్ట్ర కమిటీలోకి 11 మందికి చోటు కల్పించారు. జిల్లా నుంచి ముగ్గురికి రాష్ట్ర కార్యవర్గం నుంచి మరోసారి చోటు దక్కింది. జిల్లా కార్యదర్శిగా సాబీర్‌పాషా, అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఎన్నిక కాగా మరో ఏడుగురికి రాష్ట్ర సమితిలో చోటు దక్కింది. జిల్లాకు చెందిన ముత్యాల విశ్వనాథం, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వరరావు, సారయ్య, మున్నా, లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్‌లు ఎన్నికయ్యారు. రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులుగా మిర్యాల రంగయ్యను ఎన్నుకున్నారు.



## శిధిలావస్థకు చేరుకున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు శిధిలావస్థకు చేరుకున్నాయని, పేదవాడి కలల ప్రాజెక్టు కనుమరుగైపోయిందని వైఎస్ఆర్‌టీపీ నియోజవకర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అల్లుడు వస్తే ఎక్కడ ఉంటాడు అని చెప్పిన కేసీఆర్ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకపోయే, వచ్చిన అల్లుడు ఇంటి చివర పంచనే పండే అంటూ యద్దేవ చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మాణంలో జాప్యం చేస్తోందని, అర్హులైన పేదవాడికి అందడం లేదని అన్నారు. వెంటనే నిర్మించిన ఇళ్లను అర్హులకు పంచిపెట్టాలన్నారు. నాణ్యత లేకుండా కొన్ని ఇళ్లు నిర్మిస్తున్నారని, కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల వలయంలో రాష్ట్రం కొట్టుమిట్టాడుతుంటే అభివృద్ధి జరుగుతోందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో భూక్యా మేఘ్యా నాయక్, సలీం ఖురేషి, దారావత్ మురళి కుమార్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన డీఈవో

*జూలూరుపాడు, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈవో సోమశేఖరశర్మ బుధవారం సందర్శించారు. కేజీబీవీ పరిసరాలను పరిశీలించారు. మినరల్ వాటర్, బియ్యం రూమ్, కూరగాయల గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట ఎంఈవో వెంకట్, పద్మజ ఉన్నారు.

## అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

*పినపాక ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మద్దులగూడెం గ్రామనికి చెందిన ఓ గిరిజన యువతిపై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ చట్టాలు ఎంత పకడ్బందీగా అమలు చేసినప్పటికీ మహిళలపై అఘాయిత్యాలు, నేరాలు మాత్రం తగ్గడం లేదని అన్నారు. గిరిజన యువతిపై జరిగిన ఆకృత్యాన్ని ప్రభుత్వం గానీ, ప్రభుత్వ ప్రజానిధులుగానీ ఇప్పటి వరకు ఖండించకపోవడం దారణమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధితురాలికి జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని, బాధితురాలి కుటుంబానికి అండగా నిలిచి, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత గిరిజన యువతికి న్యాయం జరిగే వరకు అఖిలపక్షం అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్షం, ఆదివాసీ సంఘాల నాయకులు గొడిశాల రామనాథం, తోట వెంకటేశ్వర్లు, దంతులూరి రామచంద్ర రాజు, ధూళిపూడి శివప్రసాద్, ఆర్.మధుసూదన్ రెడ్డి, ఆదివాసీ సంఘం నాయకులు అలెం కోటి, గొగ్గలి రామకృష్ణదొర, కొమరం శ్రీను, కుర్సం సారయ్య, వట్టం నారాయణ దొర తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో అన్నదానం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని పాతకొత్తగూడెం ఒకటో వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు. శుక్రవారం జరిగే శోభాయాత్రలో ప్రతీ ఒక్క మంటపం కమిటీ వారు పోలీసుల సూచనలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయ్, కేతంశెట్టి సుజాత, పరమేష్ యాదవ్, కోలాపురి ధర్మరాజు, ప్రసాద్‌బాబు, కాంట్రాక్టర్ మాదా శ్రీరాములు, కొండాస్వామిలు పాల్గొన్నారు.



## ఈ నెల 16న డీవైసీఎల్‌సీతో చర్చలు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



ఈ నెల 16వ తేదీన హైదరాబాద్‌లో డీవైసీఎల్‌సీతో చర్చలు జరగనున్నట్లు జీఎం పర్సనల్ ఆనందరావు తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన సమ్మెకు కాంట్రాక్టు కార్మికులు దూరంగా ఉండాలని జీఎం పర్సనల్ ఆనందరావు పిలుపునిచ్చారు. కోవిడ్ సమయంలో మృతి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు రూ.15 లక్షల కోవిడ్ ఎక్స్‌గ్రేషియా అందించడానికి యాజమాన్యం నిర్ణయించిందని, దాదాపు 11 కుటుంబాలకు ఈ ఎక్స్‌గ్రేషియాను త్వరలోనే చెల్లిస్తామన్నారు. కాంట్రాక్టు కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ సమ్మెకు దూరంగా ఉండి తమతమ విధులకు హాజరుకావాలని చెప్పారు.

## కూనంనేని ఎన్నిక పట్ల హర్షం

*జూలూరుపాడు, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివరావు ఎన్నిక పట్ల జూలూరుపాడు మండల సీపీఐ సమితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యల పట్ల ప్రజల పక్షాన ఉండి పెద్ద ఎత్తున పోరాటాలకు నాయకత్వం వహించారని, రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, ఎల్లంకి మధు, షేక్ నాగుల్‌మీరా, చింతా స్వరాజ్‌రావు, కిలారి ముత్యాలు, పగడాల అఖిల్, యాస రోశయ్య, కొండ వీరయ్యలు శుభాకాంక్షలు తెలిపారు.



# సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని ఎన్నిక పట్ల హర్షం





ఆళ్లపల్లి ప్రభాతవార్త : సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివరావు ఎన్నిక పట్ల అళ్లపల్లి వైస్ ఎంపీపీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాల నేతగా కీర్తి గడించారని, ఉద్యమాల జిల్లాగా పేరుగాంచిన ఖమ్మం జిల్లాకు రెండు దఫాలుగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా బలమైన పోరాటాలు నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని, 2009 ఎన్నికల్లో కొత్తగూడెం నుండి సిపిఐ పార్టీ శాసనసభ్యులుగా సిపిఐ ఉపపక్ష నాయకుడిగా వ్యవహరించారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాయకుల్ని తయారు చేసుకోవడంలో చురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మిలిటెంట్ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారని అన్నారు. సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం తన జీవితాన్ని పార్టీకి అంకితం ఇచ్చిన సాంబశివరావు ఈనెల 4,5,6,7 తేదీలలో హైదరాబాద్, శంషాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర మహాసభలో ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గొగ్గల కృష్ణయ్య, మండల కార్యదర్శి నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, మండల సహాయ కార్యదర్శులు ఎస్‌కె.రహీం, మండల కో ఆప్షన్ సభ్యులు మెస్సు కోటేశ్వరరావు, ఆళ్లపల్లి సర్పంచ్ మండలోజు ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి పరమ ఇమ్మానుయేలు, రైతు సంఘం జిల్లా నాయకులు మలిపెద్ది లాజర్, గుంతోజు శివ, పూనెం సూర్యనారాయణ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## ఒడ్డుగుంపులో సీసీరోడ్డు నిర్మాణ పనులు

ములకలపల్లి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



మండలంలోని తాళ్లపాయ పంచాయతీ ఒడ్డుగుంపులో సీడీపీ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణపనులను సర్పంచ్ బైటి రాజేష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవ్వ జైరాం, పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, కోండ్రు సుందర్‌రావు, గ్రామస్తులు కారం రాంబాబు, వగ్గెల వీరస్వామి, బైటి రాము, బుల్లిబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యకు 1116 గారెలతో అలంకరణ

పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచలోని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని వెయ్యి 116 గారెలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో చలువాది రాజ్యలక్ష్మీ, పెండ్యాల రోజాలక్ష్మీ, బచ్చు హరీష, కొప్పరపు నాగేశ్వరి, పసుమర్తి నిర్మల, వారణాసి ధనలక్ష్మీ, గడ్డల కల్యాణి, రంగా సుష్మ, వంగవీటి రాజ్యలక్ష్మీ, గుబ్బ దుర్గ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి పూజల్లో పాల్గొన్న రజాక్

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



సెక్యూరిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎస్ఎస్‌వో రమణా రెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సుద్దాల నరసింగం, ఇన్‌స్పెక్టర్లు కారుకూరి రాజయ్య, రామ సుబ్బారావు, సమేదార్ పీర్ భక్తర్ ఆలీ, నాయకులు పాల్గొన్నారు.

## నవరాత్రి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచలోని తూర్పు కాపు సంఘం, సీ కాలనీ, కాంట్రాక్టర్స్ కాలనీ, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, బాపూజీ నగర్, ఇందిరానగర్, జర్నలిస్టు కాలనీ, భజనమందిరం ఏరియా, వర్తక సంఘం, బొల్లోరిగూడెం, చాకలి బజార్, రాంనగర్, పాత పాల్వంచ, జ్యోతినగర్ ప్రాంతాల్లో 30 మండపాల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ కొత్వాల శ్రీనివాసరావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు బరపటి వాసుదేవరావు, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైటర్‌బస్తీ గొల్లగూడెంలో అన్నదానం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



రైటర్‌బస్తీ గొల్లగూడెంలోని త్రిమాత ఆలయం సేమీపంలో వినాయక మంటపంలో డబ్ల్యుబీజీ యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి జీఎం సీహెచ్ స్వామినాయుడు, దుర్గాభవాని దంపతులు , కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణలు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివేకవర్దని విద్యాసంస్థల అధినేత ఎంవీ చౌదరి, జీఎం బసవయ్య, సీహెచ్ నరసింహారావు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు.






## పెండ్యాల భాగ్యమ్మ పాఠశాలలో మానిటరింగ్ టీం పరిశీలన

జూలూరుపాడు, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



మండలంలోని అన్ని పాఠశాలల్లో ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా విద్యార్థులను ఫౌండేషన్ లెటర్స్ అండ్ న్యూమరసీ ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ టీం సభ్యులు పరిశీలన చేస్తున్నారు. తొలిరోజు పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుళ సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నారో రాత పూర్వకంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రామిశెట్టి శ్రీనివాస్, ఆర్‌పీ విజయలక్ష్మీ, కాంప్లెక్స్ ఆర్‌పీ పద్మాలు పాల్గొన్నారు.

## నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



మంటపాల నిర్వాహకులు నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలని లక్ష్మీదేవిపల్లి ఎస్సై జలకం ప్రవీణ్ తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. లక్ష్మీదేవిపల్లిలోని గణేష్ నిమజ్జన శోభాయాత్ర, నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పోలీసుల సూచనలు పాటిస్తూ జరుపుకోవాలని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల్లోపు విగ్రహాలు నిమజ్జనానికి తరలించాలని చెప్పారు. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపవద్దని, చిన్నారులను నిమజ్జనానికి తీసుకెళ్లవద్దన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ములకలపల్లి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



మండలంలోని వీకే రామవరం గ్రామంలో సోడె శిరీష దశదిన కర్మలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి రవికుమార్, తాండ్ర బుచ్చిబాబు, బైటి రాజేష్, సోయం చిన్నారి, సుబ్రహ్మణ్యం, గాదెగోని వెంకటేష్‌గౌడ్, తాటి ప్రసాద్, తాటి రవి, పరిషిక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో అన్నదానం

పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరాకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా జయమ్మ కాలనీ వినాయక మంటపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు వడ్డించారు. నూకల రంగారావు, చంద్రగిరి సత్యనారాయణ, రాము నాయక్, గంజి రమేష్, బొడ్రాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన ఇద్దరు మహిళా మావోయిస్టు సభ్యులు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్**



*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:* కుర్నపల్లి, బోదనెల్లి మధ్య అటవీ ప్రాంతంలో నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ దళం సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో చర్ల పోలీసులు స్పెషల్ పార్టీ సిబ్బందితో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు అనుమానాస్పదంగా తారసపడ్డారు. పోలీసులను చూసి పారిపోతుంటే వారిని వెంబడించగా ఇద్దరు మహిళా మావోయిస్టు పట్టుబడినట్లు జిల్లా ఎస్పీ వినీత్ చెప్పారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అందులో ఒకరు చర్ల ఏరియా కమిటీ మెంబర్ అయిన మడకం కోసి అలియాస్ రజిత, దుమ్ముగూడెం మండలం, దళ సభ్యురాలైన మడవి ధని ఉన్నట్లు గుర్తించారన్నారు. వీరి వద్ద నుంచి 20 జిల్లెటిన్ స్టిక్స్, 2 డిటోనేటర్స్, కార్డెక్స్ వైర్, విప్లవ సాహిత్యాన్ని స్వాధీన పర్చుకున్నామన్నారు. వారిని విచారించగా పోలీసులను చంపాలని ఉద్దేశంతో లాండ్‌మైన్స్‌ను అమర్చడానికి, కొంతమంది ఆదివాసీ గ్రామస్తులపై దాడి చేయడానికి వస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించిన మావోయిస్టు క్యాడర్‌లోని ప్రతీ ఒక్కరి పూర్తి వివరాలను, మావోయిస్టు పార్టీకి హాకరించే మద్దతదారుల వివరాలను పోలీసులకు తెలియపర్చినట్లు చెప్పారు.

# ప్రయాణికులే ఆర్టీసీ సంస్థకు మూలాధారం

**ఖమ్మం ఆర్ఎం ప్రభులత**



*సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:* ప్రయాణికులే ఆర్టీసీ సంస్థకు మూలాధారమని, మర్యాధ పూర్వక ప్రమర్తనతో ప్రయాణికులను ఆర్టీసీ వైపుకు మల్లించే విధంగా ప్రయత్నం చేయాలని ఖమ్మం ఆర్టీసీ రివిజనల్ మేనేజర్ ఎంఈ. ప్రభులత సిబ్బందికి సూచించారు. సత్తుపల్లి డిపోలో రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం అనే ప్రోగ్రాంలో భాగంగా నాల్గవ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. శిక్షణా కార్యక్రమానికి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి అధ్యక్షతన వహించారు. ప్రయాణికులు చెయ్యి ఎత్తిన చోటటి బస్సు ఆపి ఎక్కించుకొని వారు అడిగిన చోట దించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రయాణికుల పట్ల మరాధగా ప్రవర్తిస్తూ ఓపికగా విధులు నిర్వహిస్తే డిపో ఆధాయం పెరిగి సంస్థ అభివృద్ధికి కృషి చేసిన వారువుతారని ప్రభులత తెలిపారు. సత్తుపల్లి డిపో లాభాల బాటలో పయణించేందుకు ప్రతి కార్మికుడు విధిగా ఒత్తిడిని జయించి విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. శిక్షణా కార్యక్రమాలు సంస్థ అభివృద్ధికి కార్మికులు ఎలా తట్టు కోవాలి,, ప్రయాణికుల పట్ల ఎలా మర్యాధగా మెలగాలి ఉద్యోగ రిత్య విధుల నిర్వహణ అనంతరం ఆర్దిక పరమైన విషయాలలో జాగ్రత్తలు తీసుకొని విషయాలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. విధి నిర్వహణలో అ లసత్వం వహించకుండా ఏకాగ్రతతో ఎటువంటి ఒత్తిడి లేకుండా పనిచేసినట్లయితే సంస్థ ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేయవచ్చని ఆర్ఎం ప్రభులత తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారి సంస్థ తరుపున ఈశ్వరి, రాధిక, డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, మెకానికల్ ఇంజనీర్ వెంకట నారాయణ, శివ ప్రసాద్, స్టేషన్ మనేజర్ గడ్డం శ్రీనివాసరావు, ఏడీసీలు పసుపులేటి సుబ్బారావు, కెవీ రావు, డికె. మూర్తి, ఆలి, సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ పామాయిల్ మొక్కలను పెంచుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

*దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్8 ప్రభాతవార్త :* మండలంలో హాట్ టాపిక్ గా మారిన నకిలీ పామాయిల్ మొక్కల పెంపకందార్ల పై అధికారులు చేస్తున్న దాడులు, రైతన్నల గోడు విషయంపై ఎట్టకేలకు జిల్లా స్థాయి అధికారులు గురువారం స్పందించారు. " నకిలీ పామాయిల్ మొక్కలతో కోట్లలో అక్రమ దందా " వార్తా కధనానికి జిల్లా ఉధ్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ జిల్లా అధికారి మరియన్న ఫోన్ లో స్పందించారు.ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది రైతులు ఆకతాయిలుగా మారి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనే నెపంతో పామాయిల్ మొక్కలను పెంచుతూ స్థానిక మండల స్థాయి అధికారులకు చిక్కిన మాట వాస్తవం అన్నారు. వెంటనే రైతులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా ప్రదేశానికి వెళ్ళి వాటిని ధ్వంసం చేసిన సంగతి పాఠకులకు విదితమే. ఐనా గానీ




అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారని ప్రభాతవార్త ప్రశ్నించగా జిల్లాలోని పలు మండలాలల్లో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు జిల్లా కలక్టర్ దృష్టికి ఈ సమస్యలపై లిఖితపూర్వక ఫిర్యాదు చేశామన్నారు. అట్టి విషయమై జిల్లా కలక్టర్ స్పందించారని అన్నారు. మండలంలో ఉన్న వివిద శాఖల అధికారులతో ఓ నిర్ధిష్టమైన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇట్టి కమిటీలో 1.గ్రామ పంచాయితీ కార్యదర్శి, 2.వ్యవసాయ విస్తరణాధికారి, 3.మండల వ్యవసాయాధికారి 4.మండల ఉధ్యానవన శాఖాధికారి, 5.ఆయిల్‌ఫామ్ పీల్డ్ అధికారి, 6. తహశీల్దార్ సంబందిత కార్యాలయ ఇన్‌చార్జి, 7. పోలీస్ హౌస్ ఇంచార్జి లతో కూడిన 7మందిది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలక్టర్ నుండి ఉత్తర్వులు వచ్చాయని మరియన్న తెలిపారు. మీ పరిసరాల్లో ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు రైతుల దృష్టికి వచ్చిన వెంటనే సంబందిత అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేసినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఇట్టి విషయంలో రైతులు అధైర్య పడవద్దని, పామాయిల్ మొక్కలకోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆయన సూచించారు.



# వరద బాధితులకు దుస్తులు పంపిణీ



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* మండల పరిధిలోని సున్నంబట్టి గ్రామంలో ఉన్న గోదావరి వరద బాధిత కుటుంబాలకు హైద్రాబాద్‌కు చెందిన రమాకాంత్, అనురాధ దంపతులు, మియాపూర్‌లోని హెచ్ఎంసీ స్వర్ణపురి కాలనీ వాసుల సహకారంతో వాల్‌ఆఫ్ కైండ్ నెస్ ద్వారా సేకరించిన దుస్తులు, దుప్పట్లను గురువారం బాధిత కుటుంబాలకు అందించారు. మీ కోసం మేమున్నాం కమిటీ అధ్యక్షులు నీలి ప్రకాష్, ఎర్రమిల్లి కిరణ్ ఆధ్వర్యంలో సుమారు 10 బస్తాలు దుస్తులను బాధిత కుటుంబాలకు అందించారు. కేఎస్‌కే మురళీదర్‌నాయుడు, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కలిసిన సింగరేణి ఏరియా జీఎం

*పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా బాధ్యతలు చేపట్టిన జక్కం రమేష్ గురువారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్చాన్ని అందించారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. జీఎంతో పాటు డీజీఎం శామ్యూల్ సుధాకర్ ఉన్నారు.

# పటిష్ట బందోబస్తు నడుమ గణేష్ నిమజ్జనాలు

**-గణేష్ నిమజ్జన ఏర్పాట్లను**

**పరిశీలించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



గణేష్ నిమజ్జన ఏర్పాట్లను భద్రాచలం ఏఎస్పీ రోహిత్ ఐపీఎస్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. వారికి పలు సూచనలు చేశారు. పోలీసు, రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్, ఫిషరీస్, ఎండోన్మెంట్‌ల సమన్వయంతో నిమజ్జనానికి 2 లాంచర్లు, 10 కంట్రీ పడవలు, 6 క్రేన్‌లు, 2 జేసీబీలు, 2 బ్లేడ్ ట్రాక్టర్లు, 40 మంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు 200ల మంది సివిల్ పోలీసు, టీఎస్ఎస్‌పీ, సీఆర్‌పీఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ మరియు ఆర్‌టీఏ సిబ్బందిని బందోబస్తు విధులకు ఉపయోగించనున్నారు. సుమారు 3వేల గణేష్ విగ్రహాలు భద్రాచలం చుట్టుపక్కల, అదేవిధంగా హైద్రాబాద్ నుండి నిమజ్జనానికి వస్తాయని అంచనా ఉందని, ఐటీసీ, సింగరేణి ప్రైవేటు సంస్థల సహకారం కూడా కోరడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసు వారికి సహాయ సహకారాలు అందించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ నాగరాజురెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఎస్సైలు మధుప్రసాద్, పీ.వీ.ఎన్.రావులు ఉన్నారు.

# మన ఊరు, మన బడి కార్యక్రమానికి

**సిఎంఆర్ యాజమాన్యం రూ. 50 లక్షల విరాళం**

*ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



సి.ఎం. ఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకట రమణ వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక దృక్పదమే విధిగా భావించి తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలలో ముందుండే వ్యక్తి మావూరి రమణ. ఇటీవలే ఖమ్మంలో సి.ఎం.ఆర్ షాపింగ్‌మాల్ 19వ స్టోరును ప్రారంభించిన సందర్భంలో ఖమ్మం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మన ఊరు మనబడి కార్యక్రమానికి రవాణాశాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలాజీ రూ. 50లక్షల రూపాయల విరాళం ఇవ్వటం జరిగింది. ఇదే విధంగా తమ వ్యాపార సంస్థలు ఉన్న ప్రతీచోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు కల్పించారు.




## జాతీయ స్థాయి నీట్ ఫలితాల్లో కృష్ణవేణి హవా

ఖమ్మం విద్యావిభాగం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



జాతీయ స్థాయి నీట్ ఫలితాల్లో కృష్ణవేణి హవా కొనసాగింది. గురువారం ప్రకటించిన నీట్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జాతీయ కోర్సు అయిన నీట్ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థులు ఎం.అనూష 523 మార్కులు, పి.శ్రావ్య 512 మార్కులు, ఎస్.కె.అబ్దుల్‌కరీం 486, పి.లావణ్య 451, కె.సుగమ్య 436, జి.జ్యోస్నా 423, బి.స్వర్ణ 404, టి.పూజత 401 మార్కులు సాధించారు. జాతీయ స్థాయి నీట్ పోటీ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచందర్, డీన్ శేఖర్‌బాబు, ఏఒ నిరంజన్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## రైలు కిందపడి వృద్ధుడు ఆత్మహత్య

ఖమ్మంక్రైం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



గుర్తుతెలియని 70 సంవత్సరాలు గల వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఖమ్మం, పందిళ్లపల్లి రైల్వే స్టేషన్‌ల మధ్య చోటుచేసుకుంది. ఖమ్మం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకార గురువారం ఉదయం 10.30గం॥ల సమయంలో ఒక గుర్తుతెలియని సుమారు 70 సంవత్సరాలు గల వృద్ధుడు ఖమ్మం, పందిళ్లపల్లి రైల్వే స్టేషన్‌ల మధ్యన కి.మి.నెం.487/7-9 వద్ద ఎగువకు వెళ్లు రైలు బండి కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఏవో గుర్తు తెలియని కారణాల చేత ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలియుచున్నదన్నారు. మృతుని ఎత్తు 5.5 అడుగులు, ఎరుపు ఛాయ, నలుపు, తెలుపు వెంట్రుకలు, బక్కపలచని దేహము, కుడి వైపు డొక్కపై పుట్టుమచ్చ కలదు. నిండు చేతుల తెల్లని షర్ట్, తెల్లని పంచె ధరించి ఉన్నాడు. మృతుడు ఖమ్మం పరిసర ప్రాంతాలకు చెందిన వాడు అయి ఉండవచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. కేసును ఖమ్మం రైల్వే ఇన్‌స్పెక్టర్ పి.భాస్కర్‌రావు దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని పైన తెలిపిన ఆధారాలతో గుర్తించినచో సెల్ నెంబర్లు 9400627535, 9848114202లలో సంప్రదించి తెలుపవలసిందిగా కోరారు.

## శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

కార్పొరేషన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్‌లో శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లతో కలిసి విచ్చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్ అన్నదానంలో పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక శ్రీనివాసరావు, వన్‌టౌన్ మహిళా కన్వీనర్ కొలనుపాక రమాదేవి, డివిజన్ అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు, శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అజయ్‌కు జర్నలిస్టుల అభినందనలు

### ఆకుతోట ఆదినారాయణను

### ఆప్యాయంగా పలుకరించిన మంత్రి

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 8




రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా మూడేళ్లు పూర్తి చేసుకుని నాలుగవ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గురువారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో టియుడబ్ల్యుజే (టిజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల బృందం కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజే అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆప్యాయంగా పలుకరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టెంజూ జిల్లా అధ్యక్షులు అడపాల నాగేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరావు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, నారాయణరావు (టివి9), శెట్టి రజనీకాంత్ (ప్రైమ్ నైన్), యూనియన్ జిల్లా నాయకులు అమరవరపు కోటేశ్వరరావు, కొత్త యాకేష్, ముత్యాల కోటేశ్వరరావు, కొరకొప్పుల రాంబాబు, టీఎస్ చక్రవర్తి, వనం నగేష్, సి.హెచ్.శ్రీను, పానకాలరావు, రామకృష్ణ (మహా న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రభంజనం



ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

జాతీయ స్థాయి నీట్ ఫలితాల్లో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లాలో మొదటి ఆరు స్థానాల్లో 4 స్థానాలను కైవసం చేసుకోవటమే కాకుండా దాదాపు 62 మందికి గవర్నమెంట్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించేందుకు అర్హత సాధించారని అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్‌లు తెలిపారు. ఈ ఫలితాల్లో అకాడమీ విద్యార్థులు నేహా 586 మార్కులు, రాఘవేంద్ర 583, భవ్యశ్రీ 578, బిందు 573, మోహర్నాజు 563, నాగేశ్వరిరెడ్డి 559, మనస్వి 559, జ్యోత్స్న 555, మేఘన చంద్ర 554, హరిత 531, అన్య 530, లక్ష్మీ ఉమామహేశ్వరి 526, జార్జివా 521, సాయిశ్రీ 520, స్రవంతి 516, నితిన్‌రెడ్డి 512, సనా 511, ముత్య మనస్విని 510, రామ్‌చరణ్ 510, చెన్న కేశవ్ 504, కీర్తి 504, రవీంద్రసాయి 503, ఉమామహేశ్వరి 502, ఉదయ్‌విశాల్ 500, వరుణ్ 500లు మొత్తం 550 మార్కులపైన 9 మంది, 500 మార్కులపైన 25 మంది, 450 మార్కుల పైన 50 మందికి, 75 మందికి 400 మార్కులకు పైగా లభించాయని తెలిపారు. ఈ ఫలితాలు తెలంగాణాకే గర్వకారణమని తెలిపారు. రాబోయే సంవత్సరం 150 మందికి మెడికల్ సీట్లు తేవాలనే సంకల్పంతో ముందుకు పోతున్నామని అకాడమీ డైరెక్టర్లు తెలిపారు. ఈ విజయానికి విద్యార్థుల అంకుంఠిత దీక్ష, పట్టుదలే కారణం కాకుండా విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ప్రత్యేకించి బోధనా సిబ్బంది అంకితభావం కారణమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను, బోధన, బోధనేత సిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## నీట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన హార్వెస్ట్ విద్యార్థులు

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలల్లో వైద్య విద్యను అభ్యసించటానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష నీట్‌లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించినట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు తమ కళాశాల నుండి 60 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవగా బుధవారం రాత్రి ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో 41మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. తమ విద్యార్థిని మేడిశెట్టి వెంకటసౌమ్య అత్యధిక మార్కులతో ముందంజలో నిలవగా వి.భవిత 710వ ర్యాక్, వి.వాసవి 1088వ ర్యాంక్, జి.జస్వంత్ 6414వ ర్యాంక్ సాధించటం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. వివిధ క్యాటగిరీలలో జాతీయ స్థాయి ర్యాంకులతో ఉత్తమ ప్రతిభను కనబరచటం హర్షణీయమన్నారు. మిగిలిన విద్యార్థినీ విద్యార్థులందరికీ కూడా వివిధ విభాగాలలో సీట్లు సాధించే అవకాశముందని వారు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి తమ ఛాంబర్‌లో అభినందించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. కళాశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు.

## మంత్రి పువ్వాడకు టీఎన్జీవోస్ అభినందనలు

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 8

క్యాబినేట్ మంత్రిగా మూడేళ్ల పదవీ బాధ్యతలను పూర్తిచేసుకొని నాలుగో వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మంజిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు అఫ్జల్‌హసన్, ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్‌లతో కూడిన ప్రతినిధి బృందం మంత్రి పువ్వాడను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మరెన్నో పదవులు అలంకరించాలని, జిల్లాకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోనే జిల్లా అగ్రగామిగా ఉంచాలని ఆకాంక్షిస్తూ మంత్రి పువ్వాడకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను టీఎన్జీవోస్ ప్రతినిధులు శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్‌చేసి టీఎన్జీవోస్ అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్‌కు కేక్‌ను తినిపించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి భాగం పవన్, అసోసియేట్ అధ్యక్షులు వీర నారాయణ, వైస్‌ప్రెసిడెంట్ నందగిరి శ్రీను, దాసరి రవికుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు శభాష్‌జ్యోతి, ప్రధాన కార్యదర్శి స్వప్న, నాయకులు కిరణ్‌కుమార్, సమత, రమణ, సైదులు, కృష్ణ, రవికుమార్, వెంకటేశ్వర్లు, శాంతకుమారి, శ్రీనివాస్, ప్రసాద్, రామకృష్ణ, రామారావు, స్వర్ణలత, లక్ష్మి, లావణ్య, భవాని, రాజ్యలక్ష్మి, రాధా, విజయ, మల్లీశ్వరి, అశ్వనిరెడ్డి, అనూష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.






# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్, పినపాక**

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08:*

అన్నివర్గాల అభ్యున్నతే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మణుగూరు మండల దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు ప్రభుత్వ విప్ రేగాను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఎక్కడ లేని



విధంగా దివ్యాంగులకు రూ.3016లు ఆసరా పింఛన్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల దివ్యాంగుల సేవా సంఘం సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

*కరకగూడెం,ప్రభాతవార్త:*




ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల కరకగూడెం డా.కుమారస్వామి ఆయుర్వేదిక్ ఆద్వర్యంలో మోతె గ్రామంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 102 మందిని పరీక్షించి వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా కుమారస్వామి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో దీర్ఘకాలిక పరిష్కార మార్గాలున్నాయని, ప్రజలందరూ ఆయుర్వేద మందులను విరివిగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసిన మణుగూరు పోలీసులు

*మణుగూరు,ప్రభాతవార్త,సెప్టెంబర్ 08:*

మణుగూరు మండల పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో పేకాటస్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. గురువారం పక్కా సమాచారంతో మణుగూరు డీఎస్పీ రాఘవే ంద్రరావు ఆదేశాల మేరకు సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై రాజ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు చేసి పేకాడుతున్న నలుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.15200 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా పేకాట, మట్కా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ.ముత్యం రమేష్ తెలిపారు.

## మణుగూరు డీఎస్పీని కలిసిన సింగరేణి అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08:*



మణుగూరు డీఎస్పీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్వీ రాఘవేందర్‌రావును గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఏస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08:*



మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం రాజుపేట యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, సృజన్, రవి, సురేష్. రమేష్, రాజు, నాగరాజు, రామకృష్ణ. సతీష్, ఈశ్వర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

*అశ్వాపురం, సెప్టెంబర్08, ప్రభాతవార్త.*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య జన్మదిన వేడుకలను గురువారం మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి చేసి, చరవాణిలో ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీలు కందుల దుర్గాభవాని, కమటం నరేష్, టీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, బెజ్జంకి వెంకటాచారి, మహిళా నాయకురాలు మెర్సినేని చంద్రకళ, యువజన నాయకులు సవలం అనిల్‌కుమార్, గొల్లపల్లి నరేష్ పాల్గొన్నారు.

## మణుగూరు డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన దోసపాటి

*అశ్వాపురం, సెప్టెంబర్08, ప్రభాతవార్త.*



మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కెవి రాఘవేంద్రరావును (డీఎస్పీ) గురువారం ఆయన నివాసంలో శ్రీ శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని, మెమెంటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సింగరేణి మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరిరావు, భారజల కర్మాగార ఉద్యోగులు జీఎస్ రావు పాల్గొన్నారు.

## గణేశుని మండపాలవద్ద అన్నదానం

*అశ్వాపురం, సెప్టెంబర్08, ప్రభాతవార్త.*



మండలపరిధిలోని గొల్లగూడెం, మొండికుంట రాజీవ్ బజార్‌లో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహాల వద్ద గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్, ఉపసర ్పంచ్‌లు పొడియం సుజాత, బొల్లినేని గణేష్, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, పినపాక నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్, గణేష్ ఉత్సవకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08:*

మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు గురువారం తల్లి దండ్రులు లేని పేద విద్యార్థులకు శ్రీ సత్యభాస్కర స్కూల్ పూర్వ విద్యార్థులు(1993-94టెన్త్ ) ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ చేశారు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు ఎడ్యుకేన్ కిట్లు అందజేసినట్లు పూర్వ విద్యార్థి బద్దం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి, కోటేశ్వరి, రాధాకృష్ణారెడ్డి, షీఫీ, ప్రభాకర్, శ్రీనివాస్, హెచ్‌ఎం పటేల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మీరా హుస్సేన్, ఇంద్రసేనారెడ్డి, సుధారాణి, సుజాత, సీహెచ్ శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పోషణ మాసోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08:*

మణుగూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం బండారిగూడెం-5, బావనకుంట అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీడీపీవో జయలక్ష్మీ తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుశీల, సరోజినీ, కుమారి, రాంప్రసాద్, అంగన్ వాడి టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి రంగంలో మహిళలు రాణించాలి

**- ఎమ్మెల్యే హరిప్రియ**

**- చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు 120 కుట్టు మిషన్లు పంపిణీ**





ఇల్లెందు, ప్రభాతవార్త : స్వయం ఉపాధి రంగంలో మహిళలు రాణించి ఆర్థికంగా ఎదగాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, చేతన ఫౌండేషన్ ఛైర్మన్ వెనిగళ్ల రవికుమార్‌రేణుక అన్నారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు 120 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఇల్లెందు పట్టణం జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళలు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఇల్లెందు నియోజకవర్గంలోని పలు మండలాల్లో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కుట్టు శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందారని, వారికి తోడ్పాటుకు చేతన ఫౌండేషన్ కుట్టు మిషన్ అందించిందని, దీనితో ఎవరికి వారు తమతమ ప్రాంతంలో జాకెట్లు ఇతర వస్త్రాలను కుట్టి ఉపాధి పొంది ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. మహిళాభివృద్ధికి ప్రభుత్వ ఎంతో కృషి చేస్తుందని, ఇలాంటి స్వచ్ఛంద సంస్థల తోడ్పాటుతో మరింత ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. చేతన ఫౌండేషన్ ద్వారా గతంలో కూడా పేద విద్యార్థులకు ఆన్లైన్ బోధన కోసం ల్యాబ్‌ట్యాప్‌లు పాఠశాలలకు డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు టీవీలు, కరోనా సమయంలో మెడికల్ కిట్లు అందించారని ఎమ్మెల్యే గుర్తు చేస్తూ అభినందించారు. పంపిణీ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సింగరేణి గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, చేతన ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



టేకులపల్లి, ప్రభాతవార్త: క్షయ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సులానగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి విరుగు నరేష్ అన్నారు. గురువారం లచ్చుతండా,సింగ్యాతండాలతోపాటు పలు గ్రామాలలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. 2025 కల్లా భారతదేశం నుండి సమూలంగా క్షయ వ్యాధిని నిర్మూలించడం లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరు వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం తదితర లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి తెమడ పరీక్ష, ఎక్స్ రే మొదలగు వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వెంటనే ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందని, పూర్తి ఉచితంగా అందజేసే చికిత్సలో కచ్చితంగా వ్యాధిని తగ్గించడానికి అవసరమైన మందులు ఇవ్వడంతో పటు పోషకాహారం నిమిత్తం వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల అతని బ్యాంకు అకౌంట్లో 500రూ. నెల నెలా ఇస్తారన్నారు. ఇలాంటి అవకాశాలు ప్రైవేటు ఆసుపత్రిలో లబించవని తెలిపారు. 15మంది అనుమానిత వ్యక్తుల నుండి పరీక్ష నిమిత్తం తెమడ సేకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ వ్యాధి పర్యావేక్షకుడు శంకర్, ఎఎన్ఎం పరంగిణీ, రమేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర సమితి సభ్యునిగా సారయ్య ఎన్నిక



ఇల్లెందు, ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడో మహాసహల్లో జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.సారయ్యను రాష్ట్ర సమితి సభ్యునిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇల్లెందు పట్టణానికి చెందిన సారయ్య ఏఐఎస్‌ఎఫ్‌కు ఆకర్షితుడై 1968లో నూతక్కిలో జరిగిన రాజకీయ శిక్షణా తరగతుల్లో హాజరై చురుకైన పాత్ర పోషించారు. 1969-70 వరకు ఇల్లెందు ఉన్నత పాఠశాల ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అనంతరం కళాశాల ఎన్నికల్లో కూడా విద్యార్థి సమస్యలపై పోరాడి కళాశాల ఎన్నికల్లో కూడా గెలిచారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. అప్పుడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న వారికి సింగరేని ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో 1972లో సింగరేణి ఉద్యోగంలో చేరారు. సింగరేణిలో కూడా ఉద్యమ బావాలను కొనసాగిస్తూ ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో పనిచేస్తూ నిత్యం కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యంతో పోరాడారు. 1986లో రొంపేడు ఎంపీటీసీ-2గా పోటీ చేసి గెలిచారు. ప్రజా సమస్యలపై నిత్యం స్పందించారు. 1998 సింగరేణి ఎన్నికల్లో ఇల్లెందు ఏరియాలో క్రియాశీలక పాత్ర పోషించి ఇల్లెందు ఏరియాలో గెలిపించి ఇల్లెందు బ్రాంచి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాటి నుంచి కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహిస్తూ, 2002లో కోయగూడెం ఓసీ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న క్రమంలో సారయ్యపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఆ క్రమంలో నెల రోజుల పాటు జైలు జీవితం గడిపారు. 2004లో వర్కర్స్ఐ యూనియన్ కేంద్ర కమిటీలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా యూనియన్లో అరుదైన గౌరవం దక్కింది. 2011లో సీసీఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, ఎన్నికై పార్టీని బలోపేతం చేయడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. 2015 నుంచి ఇల్లెందు ఏరియా ఏకైక భూగర్భ గని 21 ఇంక్లైన్ పరిరక్షణ ఉద్యమానికి నాయకత్వం వహించారు. ప్రభుత్వం సారయ్యపై కేసులు పెట్టినా జంకకుండా పార్టీ కోసం, ప్రజలు, కార్మికుల కోసం పనిచేశారు. 2016లో హెడ్ఓవర్మెన్‌గా ఉద్యోగ విరమణ చేసినా నమ్మిన సిద్దాల కోసం కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నారు. సీపీఐ మూడో మహాసభ రాష్ట్ర సమితి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడత ఐలయ్య, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, సహాయ కార్యదర్శులు షంశుద్దీన్, వడ్ల శ్రీనివాస్, మంచాల వెంకటేశ్వర్లు, నిమ్మల రాము, మోజెస్, భాస్కర్, కొమరయ్య, హరీష్, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




## ఘనంగా జెడ్పీ ఛైర్మన్ కోరం జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరం ఏర్పాటు**

ఇల్లెందు, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఛైర్మన్, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకల్ని ఇల్లెందు జేకే కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు పాల్గొని యువకులతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కనకయ్యకు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, రైతు సమితి అధ్యక్షులు, ఆత్మ కమిటీ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, వార్డు సభ్యులు, టీఆర్ఎస్ జిల్లా, నియోజకవర్గ, మండల, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ వచ్చిన లబ్ధిదారులకు శుక్రవారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని క్యాంపు క్యాంపు కార్యాలయ ప్రతినిధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఉదయం 10 గంటలకు పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి

**జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్**



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఉన్న ఐక్యతను మతాల పేరుతో చిన్నాభిన్నం చేస్తుందని జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన జనరల్ బాడీ సమావేశం అంగిరేకుల నరసయ్య అధ్యక్షతలో బండి రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల్లో ఉన్న ఐక్యతను రెచ్చగొడుతూ మతతత్వ రాజకీయాలు చేస్తుందని బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్ర జరుగుతుందని, దీన్ని వ్యతిరేకించాలని కోరారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యంలో ఎన్నో ప్రభుత్వ రంగ సంస్తలను సృష్టించుకుంటే మోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ దేశ భవిష్యత్తును ప్రమాదకర పరిస్థితుల్లో పడేసే విధంగా మోడీ పాలన సాగుతుందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. అదేవిధంగా సెప్టెంబర్ 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బషీరుద్దీన్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాగేశ్వరరావు, బింగి రమేష్, రావుల వెంకటరామిరెడ్డి, కొలిచలం స్వామి, దాసరి మహేందర్, దిండు మంగపతి, వసుపొంగు వీరన్న, మాచర్ల రాజశేఖర్, బండారి సైదులు, బానోత్ బాలు, నర్సుల వెంకటేశు, బత్తెం రమేష్, పల్లి రమేష్, పుటల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కను కలిసిన రాష్ట్ర స్థాయి సంఘ సభ్యులు

*దమ్మపేట రూరల్, సెప్టెంబర్8 ప్రభాతవార్త :*

కడుపులు మాడ్చుకొని ఉన్నాగానీ వెట్టి చాకిరి తప్పడంలేదు- విద్యార్ధులను పస్తులు ఉంచడం మనవత్వం కాదనే ఒకే ఒక్క కారణంతో గత రెండు సంవత్సరాలుగా జీతాలు లేకపోయినప్పటికి విధుల్లోనే ఉంటున్నామని, ఐనా గానీ జిల్లా అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆశ్రమ పాఠశాలల డైలీవేజ్ వర్కర్లు బోరున విలపిస్తున్నారు. ఈ క్రమంలో అన్ని జిల్లాలకు చెందిన అధ్యక్షులు ములుగు నియోజకవర్గ శాసనసభ్యులు సీతక్కను కలిసి తమ గోడును వెలిబుచ్చారని స్థానిక భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు మంగీలాల్ గురువారం తెలిపారు. గత కరోనా నాటి లాక్డైన్ కాలం జూన్ నుండి డిసెంబర్ వరకు విధులు నిర్వహించామని అన్నారు. ఆ కాలంలో కూడా జీతాలు రాక అప్పులు చేసుకుంటూ జీవితాన్ని,



పిల్లలను పోషించుకున్నామన్నారు. అలాగే 2020 నుండి నేటి వరకు జీతాలు ఇవ్వకపోతే దినసరి వేతనాల కూలీల బ్రతుకులు ఎలా ఉంటాయని బాదితులు గోడు వినిపించారు. ఇట్టి విషయంలో పలుమార్లు ఐటిడిఏ పివో గౌతమ్పోట్రు, డిడి , జిల్లా కలక్టర్ లకు పలుమార్లు వినతి పత్రం అందించినా సట్టించుకోవడంలేదన్నారు. ఇలాగే ప్రభుత్వం రోజువారీ వర్కర్లపై కన్నేసి, పట్టించుకోకపోతే రాష్ట్ర స్థాయి లో ఉన్న ఆశ్రమ పాఠశాలల దినసరి వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిరసన చేపట్టవలసి ఉంటుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదైనా సహనం ఉన్నంతవరకే సామాన్య ప్రజలు చూస్తుంటారని, ఆతర్వాత ఎంతటి ఉధ్యమాలకైనా తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికైనా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న తమ జీతాలను వెంటనే విడుదల చేయాలని దినసరి వర్కర్ల సంఘం కోరింది. వినతి పత్రంలో రాష్ట్ర అధ్యక్షులు యం.పాపారావు, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బాబూరావు, వరంగల్, మంచిర్యాల,మహబాద్, నాగర్కర్నూల్, ఖమ్మం జిల్లాల అద్యక్షులు వరుసగా సౌందర్య, మదనమ్మ, రాము,గోపాల్,యోహాన్ , స్థానిక వర్కర్లు దాస్, వెంకన్న, శ్రీనివాస్, సుబ్బారావు,నాగేశ్వరరావు,కారం వెంకటేష్ తదితరులు ఉన్నారు.




## ప్రజా ప్రయోజనాలే కమ్యునిష్టుల లక్ష్యం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*




ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా కమ్యునిష్టుల రాజీకయ ఎత్తుగడలు వేస్తారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముల్లగిరి గంగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత,గిరిజనుల మేలు కోరే మనుగోడులో తెరాసకు సిపిఎం తాత్కాలిక మద్దతు ఇస్తుందని అన్నారు. మతతత్వాన్ని ఉసిగొలిపే రాజకీయ పార్టీఏదైనా సమాజాన్ని విచ్చిన్నం చేసు _ందని, ప్రస్థుతం భజపా ఆ కుయుక్తులతోనే దేశంలో విభేదాలు రెచ్చగొట్టే పబ్బం గడుపుతుందని అన్నారు. ఆ కారణంగానే బజపా సిద్దాంతాలకు వ్యతిరేకంగా పనిచేసే తెరాసకు సిపిఎం మద్దతు ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర నాయకులు సిఎం కెసిఆర్ను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను ఆయన ముందు ఉంచారని వాటిపై సిఎం సానుకూలంగా స్పందించడం కూడా జరిగిందని తెలిపారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*



వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జనోత్సవాన్ని భక్తులు భక్తిప్రపక్తులతో నిర్వహించారు. పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంక్ ఎదురు వీధిలో ఏర్పాటు చేసిన గణనాధున్ని మరియు కోనేటిబజార్, చిన్నంశెట్టిబజార్లలో ఏర్పాటు చేసిన గణనాధులను గురువారం పట్టణ పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ గణనాధునికి నిమజ్జన వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత 9 రోజులుగా పూజలందుకున్న గణనాధుడ్ని భక్తిప్రపక్తులతో వైభవోపేతంగా ఊరేగింపు నిర్వహించి అంకమ్మచెరువు వద్ద నిమజ్జనం చేశారు.

## భవన నిర్మాణం కోసం విశ్రాంత ఉద్యోగి వితరణ

*పెనుబల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త ::*

పెనుబల్లి మండలంలో నిర్మించతలపెట్టిన విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి విశ్రాంత ఉద్యోగి సుబ్బరామశాస్త్రి గురువారం రూ. 10 వేలు సంఘానికి అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం పోరాడుతున్న సంఘంకు తన వంతు సహాయంగా రూ. 10 వేలు వితరణ అందజేసినందుకు సభ్యులు తాండ్ర రాజేశ్వరరావు, టీవీ. రామారావు, చాంద్సాహెబ్, మునేశ్వరరావు, కాటంరాజు తదితరులు దాత సుబ్బరామశాస్త్రికి పూలమాల వేసి, శాలువాతో సన్మానించారు.

## అన్నారుగూడెంలో మహా అన్నదానాన్ని ప్రారంభించిన మట్టా దయానంద్

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8*

తల్లాడ మండలంలోని అన్నారుగూడెంలో ఎంపిటిసి గోవింద విజయమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని తెరాస సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర ్పంచ్ మారెళ్ల మమత, ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, తెరాస నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, కెవి, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకూబ్పాషా, గోవిందు సురేష్ పాల్గొన్నారు.



## తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*



కల్లూరు ఎంపీడాఓ కార్యాలయంలో గురువారం తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 16, 17, 18 తేదీలలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులతో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేది 15 వేల మందితో నియోజకవర్గ కేంద్రంలో సభ జరిపి తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈ సభను విజయవంతం చేసేందుకు పల్లె, పట్టణం ప్రాంతాలకు చెందిన అంగన్వాడీ, వీఓఏలు, గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధులు, పాలకవర్గం, యువతీ యువకులు గ్రామీణ ప్రజలతో విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని అదే రోజు వారికి బస్సు సౌకర్యం, భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. 17వ తేదీ హైద్రాబాద్లోని ఆదివాసి భవనం, బంజారా భవనం ప్రారంభంకు వాచ్యనాయక్ తండా, ఓబులరావు బంజర్, లక్ష్మీపురం, హనుమతండా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, ఐకెపి, అంగన్వాడీ వారు తప్పనిసరిగా భవనాలు ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావాలని, 18వ తేదీన జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్లను, ప్రముఖులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, ఎస్సై వెంకటేష్, ఎంఈఓ దామోదర ప్రసాద్, ఏపిఎం వెంకటరామారావు, సిడిపిఓ కృష్ణకుమారి, జట్పీటీసీ కట్టా అజయ్కుమార్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ లక్కినేని రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోగా నూతన బాధ్యతలు చేపట్టిన రామాచారి

*తిరుమలాయపాలెం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

తిరుమలాయపాలెం మండలం నూతన ఇంఛార్జి విద్యాశాఖ అధికారిగా బి.వి.రామాచారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్ఛార్జిగా పనిచేసిన మూడ్ శ్రీనివాస్ని విధుల్లో అలసత్వం వహించిన కారణంగా అదనపు బాధ్యతల నుండి తప్పించిన సంగతి విదితమే. కాగా ఆయన స్థానంలో బి.వి.రామాచారిని నియమించాఉ. ఈ మేరకు డీఈవో యాదయ్య ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని ఖచ్చితంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఐఆర్పీ వీరన్న, సిఆర్పీలు గోవర్ధనాచారి, నాగమణి, రమేష్, కార్యాలయ సిబ్బంది హైమావతి, విజయ్, ఉపేందర్, పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మందలపల్లిలో అంతరాష్ట్ర చెక్పోస్టు ఏర్పాటు

*దమ్మపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మందలపల్లి సర్కిల్ వద్ద అంతరా ్ష్ట చెక్పోస్టును ఏర్పాటు చేశారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్పోస్టును రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో పర్యవేక్షించనున్నారు. ముద్ద చర్మవ్యాధి నివారణకు గాను ఈ చెక్పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వచ్చే తెల్ల పశువులను, నల్ల పశువులను పూర్తిగా నియంత్రించబడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాదికారి మన ్యం రమేష్బాబు, ఎస ఐ శ్రావణ్కుమార్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలబడి సేవలు చేసిన నిజమైన కామ్రేడ్ రామకృష్ణ

*పెనుబల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని కొత్తలంకపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని సుందరయ్య కాలనీ నందు కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్న 22వ వర్ధంతి కార్యక్రమం పోతిని సత్యనారాయణ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ రామకృష్ణ నిరుపేద కుటుంబంలో పుట్టి, పేద ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల పక్షాన నిలబడుతూ సేవలు చేసిన నిజమైన కామ్రేడ్ రామకృష్ణ అని కొనియాడారు. నమ్మిన సిద్దాంతం కోసం కడ వరకు నిలిచిన నేత సత్తెనపల్లి రామకృష్ణ అన్నారు. 2000వ సంవత్సరంలో ఆగస్టు 28వ తేది విద్యుత్ ఉద్యమ పోరాటంలో బషీర్బాగ్ కాల్పుల్లో తుటాలు దిగి 12 రోజుల్లో ప్రాణాలతో ఉండి అమరుడైన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణకు విప్లవ నమస్కారాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల బాబు, సభ్యులు పోతిని కొర్రయ్య, వెంకటేశ్వరరావు, చిలక రమణ, వడ్డెక బజార్, గొల్లమందల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ వ్యాఖ్యలను ఖండించిన వైరా ఎమ్మెల్యే

**బిజెపి ప్రతినిదా మీరు : ఎమ్మెల్యే రాములునాయక్**

**మీ మీద పోరాటానికి సిద్ధం**

**గవర్నర్ ఉద్దేశించి వ్యాఖ్యలు**

*వైరా, సెప్టెంబర్08, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గవర్నర్ వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు సుఖ సంతోషాలతో ఉన్నారని, ఇలాంటి సమయంలో గవర్నర్ అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రతినిధిగా ఉన్న గవర్నర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు.

## గాంధీనగర్‌లో మహా అన్నదానం

*వైరా, సెప్టెంబర్08, ప్రభాతవార్త:*



శ్రీసాయి గజానానా ఉత్సవ కమిటీ గాంధీనగర్ వైరా వారి ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవం పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పూర్తి సహాయ సహకారం అందించారు. మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, కమిటీ సభ్యులు వూరుకొండ శ్రీనివాసరావు, చేడే సుధాకర్, వెలివెట్టి నర్సింహారావు, గోపిచటి నర్సింహారావు, ముట్టుకుల రాజేశ్వరరావు, గోంగూర శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ స్వామి రామాలయంలో మహా అన్నదానం

*కారేపల్లి, ప్రబాతవార్త, సెప్టెంబర్ 8*

గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సింగరేణి మండలం మాదారంలో గల శ్రీసీతారామాంజనేయస్వామి రామాలయంలో గురువారం ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో బాగంగా పూజారి సురేష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా మాదారం ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావు, బాగం రవీంద్ర హారిక, కిలారు మన్మదరావు తులసమ్మ దంపతులు ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. భారీసంఖ్యలో మహిళలు హాజరుకాగా పూజారి తీర్ధప్రసాదాలను అందజేసారు కాగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామి వారి లడ్డూను వేలంపాట వేయగా ఎంపిటిసి దంపతులు బాగం రూపానాగేశ్వరరావు రూ 22116లకు దక్కించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, కిలారు మన్మధరావులు ప్రారంభించారు ఈ కార్యక్రమాలలో ఆలయ నిర్వాహక కమిటి సబ్యులు చెరుకూరి వెంకటేశ్వర్లు, బాగం వెంకట అప్పారావు, గుర్రం ప్రభాకర్, పోతనబోయిన సహదేవ్, మంకెని పెద్దసైదులు, తన్నీరు కోటయ్య, గ్రామపెద్దలు ఆలయ కమిటి సబ్యులు పాల్గొన్నారు అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.



## రెబ్బవరంలో ఆసరా పత్రాలు అందజేత

*వైరారూరల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని సర్పంచ్ సాదం రామారావు అన్నారు. గురువారం మండల పరిదిలోని రెబ్బవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అర్హులైన వారికి నూతన ఆసరా పెన్షన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు తూము సుధాకర్, పిట్టల అంజయ్య, వేల్పుల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## బిసి కాలనీలో అన్నదాన కార్యక్రమం

*కారేపల్లి, ప్రబాతవార్త, సెప్టెంబర్ 8*



సింగరేణి మండలం మాదారం బిసికాలనీలో చెగువేరా యూత్ ఆధ్వర్యంలో గురువారం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్బంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహక కమిటి సబ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసారు విగ్రహ దాత గడ్డం ఉపేందర్, ధనలక్ష్మీమ్మలతో పాటు చెగువేరా యూత్ ఆధ్వర్య ంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు కోయిల శ్రీనివాస రావు, బట్టు సంగయ్య, బట్టు నరసయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

*కారేపల్లి, ప్రబాతవార్త, సెప్టెంబర్ 8*



కారేపల్లి కవిత ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ గురుకుల విద్యాలయంలో గురువారం మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేసారు ఈ సందర్బంగా వైద్యాదికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి రోజు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు జలుబు, జ్వరం వచ్చినపుడు తక్షణమే వైద్యపరీక్షలు నిర్వహించుకుని మందులు వాడాలన్నారు పరిసరాలు పరిశుభ్రతగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.




## నీట్‌లో 555 మార్కులు సాధించిన లక్ష్మీపురం విద్యార్థిని

*వైరారూరల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త:*



వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు సంగెపు కృష్ణ, అరుణ దంపతుల కూతురు సంగెపు జ్యోత్స్న నీట్ 2022 పరీక్షలో 720 మార్కులకు గాను 555 మార్కులు సాధించింది. నీట్ ఆల్ ఇండియాలో 45260 ర్యాంకు సాధించింది. సంగెపు జ్యోత్స్నను గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు శుభకాంక్షలు తెలిపారు.

## నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్తలింగాల సొసైటీ ఆఫీస్ వద్ద ప్రతిష్టించిన గణేష్ మహారాజ్ మండపంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. నిర్వాహక కమిటీ నిమజ్జన కార్యక్రమంను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కమటం వీరయ్య, వైకుంఠం, హెచ్. బ్రహ్మాం, కమటం వెంకటేశ్వర్లు, చెరుకు మల్ల బ్రహ్మయ్య, పగిడిపల్లి ప్రభాకర్, ఉపేందర్‌రెడ్డి, ఎడ్లవల్లి బాబు, తోటకూరి ఉపేందర్, రాయల విజయ్, గాదె నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు కామేపల్లి గోల్లబజార్ సెంటర్ లోని గణేష్ మండపం వద్ద మహా అన్న దాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గురువారం నిర్వాహకులు తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీకి చెందిన అమిరిబోయిన తిరపయ్యయాదవ్, ఉపేందర్, యాకూబ్‌పాషా, సతీష్, రాజేష్, హరికృష్ణ, రామకృష్ణ, మైన్, కోటి, గోవర్ధన్, నవీన్, శివకృష్ణ, పవన్, స్వర్ణ, అబ్బాస్, అవినాష్, సాయిరాం, పాషా, అన్వర్, జానీ, వపన్, నరేష్ కోరారు. ఈ మేరకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గణేశునికి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలి

*కారేపల్లి, ప్రబాతవార్త, సెప్టెంబర్ 8*

గ్రామాలలో గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కారేపల్లి రూరల్ సిఐ ఆరీఫ్ ఆలీఖాన్ అన్నారు. మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయతీ బీక్యాతండాలో గల సాయిబాబా ఆలయంలో గురువారం నిమజ్జనం నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తున్న ఉట్టికొట్టే కార్యక్రమాన్ని సిఐ ప్రారంభించారు మండపం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అనంతరం నిర్వాహక కమిటి శాలువాతో ఆయన్ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెరాస మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సర్పంచ్ అజ్మీర అరుణ, ఉపసర్పంచ్ భూక్యా రాజేష్, కరణ్‌సింగ్, రాంకీ, దేవీలాల్ లచ్చు, ప్రసాద్, నందియా, మిట్టూ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి అండగా ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అల్లు చిన్నం నాయుడు కారు ఢీ కొట్టిన ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మృతదేహాన్ని సందర్శించి ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి వారి ఆ కుటుంబాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతుడి భార్యకు ఆ కంపెనీ తరపున నెల నెలా జీతంతో పాటు రూ. 10 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. అంతకు ముందు మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర మున్సిపల్ చైర్మన్‌కు విషయం తెలియజేసి అట్టి పోస్టు మార్టం, అంతిమ యాత్ర వంటి కార్యక్రమాలను ఎమ్మెల్యే సండ్ర అప్పగించడంతో చైర్మన్ కూసంపూడి మహేష్ ఏర్పాట్లు చేయడం జరిగింది. మృతుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, పార్వతీపురం జిల్లా, మకావు మండలం కగ్రిపల్లి గ్రామం కావడంతో మృతుడికి సంబంధించిన సమాచారం తదితర వివరాలు చైర్మన్ మహేష్ బాధ్యత తీసుకొని పూర్తి చేయడం పట్ల ఎన్టీఆర్ నగర్ పట్టణ వాసులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ షిర్డీ సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*
సత్తుపల్లి పట్టణ శివారులోగల జేవీఆర్ పార్కు ఎదురుగా వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆ దేవాలయంలో నూతన కమిటీ అధ్యక్షులు అడపా సాయి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలలో కమిటీ బాధ్యులు దోసపాటి రాజా, ఓబిలిశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం బాబాకు పంచామృతాలతో అభిషేకాలు చేయడంతో పాటు ( ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్న హారతి అనంతరం పర్వతనేని



తిరుమలసాయిరామ్ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు పర్వతనేని శ్రీనివాస్, శ్రీదేవి, సోదరి హిమశ్రీలు అన్నదానానికి రూ. 25 వేలు సమర్పించారు. కమిటీ ఆధ్వర్యంలో బాబా సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వమించి అన్నప్రసాదాలను అందించడం జరిగింది. సాయంత్రం బాబాకు పల్లకి సేవ నిర్వహించారు. అన్నదానానికి ముందుకు వచ్చిన పర్వతనేని శ్రీనివాస్, శ్రీదేవిలను కమిటీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న సాయి కృష్ణ ప్రసాద్, మరియు దోసపాటి రాజాలు సన్మానించారు. చుట్టు పక్కల గ్రామాలను నుంచి గ్రామాలను నుంచి కూడా భక్తులు బాబాను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవానికి ఏర్పాట్లు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర విమోచనా దినోత్సవాన్ని ప్రభుత్వ పరంగా మూడు రోజుల పాటు నిర్వహించాలని తలపెట్టడంతో అధికారులు ఆ దిశగా ఏర్పాట్లలో నిమఘ్నమయ్యారు. ఈ నెల 16, 17, 18 మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని తలపెట్టడంతో నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో కల్లూర్డు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో కల్లూరు ఏసీపీ ఎన్. వెంకటేష్, సీఐ టి.కరుణాకర్, ఎంఈఓ వీరేశం, తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాతలతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పైన తెలిపిన తేదీలలో నియోజకవర్గ కేంద్రంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ, కల్లూరు ఐదు మండలాల నుంచి 15 వేల మంది జనాభాతో సత్తుపల్లిలో భారీ ఎ త్తున ర్యాలీ నిర్వహించి ర్యాలీకి హాజరైన ప్రజలకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కూడా అధికారులు చర్చలు జరిపారు. పెద్ద ఎ త్తున జరిగిన జన సమీకరణ లో భాగంగా వారి వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఈ రోజు ఆర్డీఓ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏసీపీ ఎన్. వెంకటేష్, సీఐ కరుణాకర్‌లు స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలలో ఆర్ఐ నరేష్, సర్వేయర్ లక్ష్మణరావులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి రామకృష్ణ ఆశయాలను కొనసాగించాలి

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8*
తల్లాడ మండలం గోపాలపేటలో సత్తెనపల్లి రామకృష్ణ 22వ వర్ధంతిని రామకృష్ణ స్థూపం వద్ద పూలు వేసి మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు నల్లమోతు మోహనరావులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు విధానాలు అ మలుచేస్తూ ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 28 ఆగష్టు 2000లో పెరిగిన విద్యుత్ ధరలను నిరసిస్తూ శాంతియుతంగా జరుగుతున్న ర్యాలీని అత్యంత కిరాతకంగా అణిచివేయాలని గుర్రాలతో తొక్కించి లాఠీచార్జి బాష్పవాయి గోళాలు వాటర్ క్యాన్లను ప్రయోగించి కాల్పులు జరిపారన్నారు. ఆ కాల్పుల్లో విష్ణువర్ధన్‌రెడ్డి బాలస్వామి ఇద్దరు అక్కడికక్కడే మరణించగా వందలాది మంది గాయాలు పాలయ్యారన్నారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 12 రోజుల తరువాత సెప్టెంబర్ 8న



సత్తెనపల్లి రామకృష్ణ మరణించారన్నారు ఆ పోరాట ఫలితంగా 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వేదిక మీదనే ప్రజల సాక్షిగా ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకం చేసారన్నారు నేడు అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలను కోలుకోలేని దెబ్బతీస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్‌చట్టానికి అనుకూలంగా రాష్ట్రప్రభుత్వం మద్దతు తెలిపిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను చీల్చి ప్రజలపై భారాలు మోపుతుందని, ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు కట్టబెడుతుందన్నారు ఈ కార్యక్రమంలో పారసాని వెంకటయ్య, ఆలస్యం బుచ్చయ్య, కొమ్మినేని రాంబాబు, నున్న శ్రీను, సాయిఇ వెంకటయ్య, పేరసాని సత్యనారాయణ, కొమ్మూరి గోపాలరావు పాల్గొన్నారు.

# లంకపల్లి సెక్టార్‌లో జాతీయ పోషణ మాసోత్సవాలు

*పెనుబల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త ::*
జాతీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని లంకపల్లి సెక్టార్ రామచంద్రరావు బంజర్ గ్రామపంచాయితీలో గురువారం అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు, చిరు ధాన్యాలు, ఆహార పదార్థాలు ప్రదర్శించి, తల్లి బిడ్డతో ఉన్న ఐసిడిఎస్ సింబల్‌ను గుర్తు చేస్తూ ఆరోగ్యవంతమైన తెలంగాణ ఉండాలని తల్లులకు అవగాహన



కలిగించి, పోషణ నినాదాలతో ర్యాలీ, ప్రతిజ్ఞ, సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి. రాణి, సర్కిల్ సూపర్‌వైజర్ లక్ష్మీకాంతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ పొట్టెమ్మ, ఎఎన్ఎం కృష్ణకుమారి, ఆశాలు, యలమర్తి శ్రీనివాసరావు, స్కూల్ టీచర్, గ్రామ దీపిక రాంబాయి, గర్భిణిలు, బాలింతలు, గ్రామ పెద్దలు విజయ కుమారి, అంజమ్మ, శిరోమణి, ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*



శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఊరేగింపులో డిజే సౌండ్ వాడరాదని, మద్యం సేవించి, ఊరేగింపులో పాల్గొనవద్దని, నిమజ్జన ఉత్సవాల్లో పోలీస్ అధికారులకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సహకరించాలని, నిమజ్జన కార్యక్రమాలు రాత్రి గం. 11.00లోపు పూర్తి చేయాలని, నిమజ్జనం చెరువుల్లోనే చేయాలని, ఉత్సవ కమిటీలను కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానంపై గ్రామాల్లో ప్రచారం

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పలు గ్రామపంచాయితీలలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఏపిఎంల పర్యవేక్షణలో గ్రామాల్లో ప్రతి ఓటర్‌ను ఇంటింటికి కలుస్తూ ఆధార్ అనుసంధానంపై విఓఏలు, అంగన్‌వాడీలు, గ్రామపంచాయితీ కార్యదర్శులు గరుడ యాప్‌లో ఆధార్ అనుసంధానం చేస్తూ అవగాహన కల్పిస్తూ ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమాలను రెవిన్యూ, పంచాయితీ రాజ్, సెర్ఫ్ అధికారులు ప్రతి రోజు సమీక్ష చేస్తున్నారు.

## ఉత్తమ లెక్చరర్ పురస్కార గ్రహీత రాధికను సన్మానించిన సండ్ర

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8*
హైదరాబాద్‌లో ఇటీవల విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాష్ట్ర సా_యిలో అందుకున్న తల్లాడకు చెందిన దగ్గుల రాధికను ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య ఘనంగా సన్మానించారు ప్రస్తుతం ఆమె లంకపల్లిలో జూనియర్ లెక్చరర్‌గా మహాత్యాజ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల జూనియర్ కళాశాలలో ఎకానిమిక్స్ లెక్చర్‌గా విదులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు విశిష్ట సేవలందించినందుకు గాను గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య తల్లాడలోని దగ్గుల శ్రీనివాసరెడ్డి నివాసంలో రాదిక చంద్రశేఖర్ రెడ్డి దంపతులను అభినందించి శాలువాతో సన్మానించారు. తెరాస మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, సర్పంచుల సంఘ మండల అద్యక్షులు శీలం కోటారెడ్డి, తెరాస జోనల్ అద్యక్షులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు రఘు, కుటుంబసభ్యులు దగ్గుల అప్పిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.



# సార్వత్రిక ఎన్నికల లక్ష్యంగా జోడో యాత్ర

## కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపిన రాహుల్



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*
వచ్చే సార్వనరతిక ఎన్నికల లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపి దేశంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త విధివిధానాలను కల్పించే లక్ష్యంతో అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో సుదీర్ఘ పాదయాత్ర కన్యాకుమారి నుండి ప్రారంభమై దేశవ్యాప్తంగా 12రాష్ట్రాల్లో సుమారు 3570కిలోమీటర్లు నిర్వహించనున్న భారత్ జోడో యాత్రకి సంఘీభావంగా తిరుమలయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామం నుండి దమ్మాయిగూడెం వరకు మండల అద్యక్షుడు బెల్లం శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్‌రెడ్డి ఆద్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం నుండి తిరుమలయపాలెం వరకు రూరల్ మండల అద్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆద్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మొదట బచ్చోడు గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... రానునన ఎన్నికల్లో కేంద్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ శ్రేణ/లను ఉత్తేజపరచి అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలను ఎండగట్టేందుకు రాహుల్‌గాంధీ జోడో యాత్రని ప్రారంభించారని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వారు కోరారు. పాదయాత్రలో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు కేతినేని వేణు పోటు లెనిన్ మద్ది శ్రీనివాస్ రెడ్డి, ముత్తాగూడెం సర్పంచ్ భూజెందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మద్ది వీరారెడ్డి, మొక్క శేఖర్‌గౌడ్, తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, జూలకంటి సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ పాషానాయక్, గోళ్ళ లింగయ్య, బాలాజీ, గడ్డికొప్పుల రాజు, నల్లబెల్లి లింగయ్య, ఉడుగు ఉపేందర్, హన్మంతు, బ్రహ్మయ్య, వీరన్న, సురేష్, భరత్,సురేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల్‌మీరా, రాజేష్, మోహన్‌చందు, శరత్,మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## అన్నదానంను ప్రారంబించిన ఎస్సైతోట నాగరాజు

*ముదిగొండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*



మండలంలోని బాణాపురం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివపార్వతి కమిటీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్సై తోట నాగరాజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ఇలా మాట్లాడఉతూ..... వినాయకుని నిమజ్జనంభక్తి శ్రద్దలతో చేయాలని నిమజ్జనం కార్యక్రమం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల లోపు పూర్తయ్యేలా ఆయా గ్రామాల వినాయక కమిటీలు ప్రణాళికతో ఏర్పాట్లు చేసుకోవాలని, అదే విధంగా ఖమ్మం సీపీ ఆదేశాల మేరకు నిమజ్జనం రోజున ఎటువంటి డీజేలకు పర్మిషన్ లేదని, నిమజ్జనం రోజున విగ్రహాల వెంట చిన్న పిల్లలను తీసుకెళ్ళద్దని ప్రశాంతమైన వాతావరణంలో భక్తి శ్రద్దలతో నిమజ్జన క్యాక్రమాన్ని ముగించుకోవాలని నిమజ్జనం రోజున వాంతి భద్రతలకు భంగం కలిగించేలా ఎవ్వరు ప్రకర్తించినా చట్టపరమైన చర్యలు తీసుకఉంటామని వారు తెలిపారు. శివపార్వతికమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ చింతకాయల రామారావు, ఆవుల లక్ష్మారెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, జి వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంను ప్రారంభించిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*
నవరాత్రుల సందర్బంగా మండల పరిధిలోని తూర్పుతండా, నడిమీతండా, హైదరసాయిపేట గ్రామంలో గణేస్ యూత్ ఏర్పాటు చేసిన గణనాధుడికి ఎంపీపీ బోడ మంగీలాల్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ఈ సందర్బంగా ఎంపీపీ బోడ మంగీలాల్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంను ఆయన ప్రారంభించి ఈ సందర్బంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ఏలాంటి ఘర్షణలకు తావు లేకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనకోరారు. ఎవరైనా ఉత్సవాల్లో ఆవాంచనీయ సంఘటనలకు పాల్పడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. ముఖ్యంగా నిమజ్జనం నిర్వహించేటప్పుడు ప్రశాంతంగా శోభయాత్ర నిర్వహించి చెరువులు దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరనపంచ్ మట్ట కరుణ, కృష్ణరావు, బానోత్ చిమ్లా, బానోత్ ఉపేందర్, భూక్యాపాండు, బిక్యా మోహన్‌రావు, నూనవత్ శ్రీనునాయక్, సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జూడో యాత్రకు మద్దతుగా రాయల సంఘీభావం పాదయాత్ర

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*
భారతదేశ సమైక్యత, సమగ్రత కోసం ఏఐసిసి జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు మద్దతు, సంఘీభావంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు గురువారం నేలకొండపలి ్ల మండలంలో చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ పాదయాత్రకు ముందు తొలుత స్దానిక శ్రీరాజగోపాలస్వామి దేవాలయం నందు ఆయన ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్బంగా పాదయాత్ర ప్రారంభించిన రాయల నాగేశ్వరరావుకు నేలకొండపలి ్ల మండల మహిళా అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి మంగళహరతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన ఈ పాదయాత్ర నేలకొండపల్లి, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, మూటాపురం గ్రామాలలో ఆయన పాదయాత్రలు నిర్వహించారు. ఈ సందర్బంగా రాయల నాగేశ్వరరావుకు అన్ని గ్రామాలలో ఘనంగా స్వాగతం లభించింది. ఈ పాదయాత్రలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నేలకొండపలి ్ల ఎంపిటిసి మెంబర్-2 దోసపాటి కల్పన, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, మట్టయ్య, యడవల్లి నాగరాజు, చిన్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కేసిఆర్ ప్రభుత్వానికి ఆశీస్సులు ఇవ్వండి

### -పాలేరు ఎమ్మెల్యే కందాళ వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*



పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు నిచ్చి ఆశీర్వదించాలని పాలేరు శాసన సభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. గురువారం బుద్దార ం, కొంగర, కట్టుకాచారం, అప్పలనర్సి ంహపురం, రాయగూడెం, రామచంద్రాపురం, సుర్దేపలి ్ల, చెన్నారం, శంకరగిరితండా, మూటాపురం గ్రామాలలో లబ్దిదారులకు ఆసరా పెన్షన్‌లను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపలి ్ల ఎంపిపి వజా ్జ రమ్య, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి, స్దానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నర్సి ంహరావు, అంకెల మస్తాన్‌రెడ్డి, కంజుల మోహనరెడ్డి, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధుకాన్ షుగర్స్‌లో గణేష్ నిమజ్జనోత్సవం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గరువారం అమ్మగూడెం వద్ద గల మధుకాన్ షుగర్ ఫాక్టరీ నందు గణేష్ నిమజ్జన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వినాయకుడి మండపంలో మధుకాన్ షుగర్స్ ఈడి నామా కృష్ణయ్య ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అందరూ రంగులు జల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుకాన్ షుగర్స్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహాశీల్దార్‌నీ కలిసిన వైఎస్ఆర్ టీపీ నాయకులు

*ముదిగొండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*
ముదిగొండ మండల నూతన తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జి శిరీషను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కిప్పన వైఎస్ఆర్ పార్టీ మండల అద్యక్షుడు సామినేని రవి, మండలంలో భూ సమస్యలు చాలా ఉన్నాయని, సాదా బైనామా భూములకు పట్టాలు ఇచ్చినప్పుడు రెవిన్యూ వాళ్ళ తప్పిదాల వల్ల ఒకరు భూమి మరొకరికి పట్టాలు అయినాయని, అదే విధంగా అసలు పట్టాదారులను కూడా ఈ సమస్య పట్టిపీడిస్తుందని ధరణి పోస్టల్ లో దీనికి సంబందించి ఎటువంటి ఆప్షన్ లేకపోవడంతో భూమి ఒకరిది పేరు మరొకరిది ఉంటుందని, ఈ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మరికంటి శ్రీనివాసరావు, ముహూర్దాల సంజీవరెడ్డి, మరికంటి రామయ్యగౌడ్, కొమ్మూరి రమేష్, మరికంటిబాబురావు, కొండయ్య, జ్ఞానేష్, తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడకు శుభాకాంక్షలు తెలిపిన మండల టీఆర్ఎస్ నాయకులు

*ముదిగొండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి గురువారం రోజుకీ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజు ముదిగొండ మండల టీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, రైతు సమన్వయ అద్యక్షులు పొట్ల ప్రసాద్, బీసీ సెల్ మండల అద్యక్షులు తోట దర్మారావు, డీసీసబీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ వేముల శ్రీను, జిల్లా నాయకులు పసుపులేటి వెంకట్, బత్తుల వీరరెడ్డి, పచ్చ సీతారామయ్య, సోషల్ మీడియా ద్వారా రాము పాల్గొన్నారు.



# పేదల అభివృద్ధి, సంక్షేమంతో మూడేళ్లు పూర్తిచేసుకున్న మంత్రి పువ్వాడ

**నిత్యం ప్రజల కోసమే...**

**ప్రజలతోనే.. ప్రజల వద్దకే...**

**అభివృద్ధిని కొత్తగా పరిచయం చేసిన మంత్రి పువ్వాడ**

*ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 8*

రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా మూడేళ్లు పూర్తిచేసుకుని నాలుగవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మం విడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను పలువురు నాయకులు, అభిమానులు ఆత్మీయంగా శాలువాలతో సత్కరించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేరువేరుగా ఏర్పాటు చేసిన కేక్‌లను మంత్రి కట్ చేశారు. అనంతరం పలు శాఖల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు శాలువాలు, పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కాబినేట్‌లో పనిచేయడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో ముందుంచేందుకు ఉద్యమ నాయకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. రాష్ట్ర ప్రగతిలో నాకు భాగస్వామ్యం కల్పించినందుకు వారికి నేను రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నాపై నమ్మకం



ఉంచి నాకు కేటాయించిన రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణాశాఖలు తనకు రెండు కళ్ల లాంటివని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కీలకమైన ఈ రెండు రంగాలను అందరి సహాయ సహకారాలతో ప్రజలకు మరింత చేరువ చేయడానికి పలు సంస్కరణలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.

...నాయకులు, అభిమానులు మాట్లాడుతూ....

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, అభిమానులు మాట్లాడుతూ..పేదల అభ్యున్నతి కోసం సమాజానికి తనవంతుగా ఏదో చేయాలని తాపత్రయంతో గెలిచిన తనకు తెలంగాణ ప్రభుత్వం మంత్రిగా అద్భుత అవకాశం ఇవ్వటం పట్ల దాన్ని పేదల సంక్షేమం కోసం ఉపయోగించాలని నిత్యం మంత్రి అజయ్‌కుమార్ ఆరాటపడ్డారన్నారు. గెలిచిన తొలిరోజు నుండి అభివృద్ధి, సంక్షేమంతోనే మూడేళ్లు పూర్తి చేసుకున్నారని, నిత్యం ప్రజల కోసం.. ప్రజలతోనే... ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లి నూతన ఒరవడిని సృష్టించారని, ఎంతో ఆలోచన చేసి అనేక కార్యక్రమాలు రూపొందించారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలినాళ్లలో ఖమ్మం కార్పొరేషన్‌లో కేవలం 12వేల మందికి మాత్రమే పెన్షన్‌లు వచ్చేవని, శరవేగంగా విస్తరిస్తున్న ఖమ్మంలో ఎందరో అర్హులైన పేదలకు పెన్షన్ రానివారు అప్పటి ఎమ్మెల్యే పువ్వాడ ఇంటి ముందు వందల మంది పడిగాపులు కాచి తమకు ప్రభుత్వం నుండి పెన్షన్ ఇప్పించాలని విజ్ఞప్తులు చేసుకోగా స్పందించిన పువ్వాడ కేవలం ఇంటి ముందు ఉన్న వారికి మాత్రమే కాకుండా నిజంగా అర్హులైన వారందరికీ పెన్షన్‌లు ఇప్పించాలనే సంకల్పంతో ఆయా పేదలను వెంటవేసుకొని అధికారులను కలిసి సమస్యను విన్నవించారు. స్పందించకపోవటంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరాహార దీక్షకు దిగటంతో ఖమ్మం ప్రజలు పువ్వాడ అజయ్ వెనుక నిలబడ్డారన్నారు. ఈ విషయమై హైదరాబాద్ చేరి అక్కడి నుండి జిల్లా కలెక్టరేట్‌కు ఆదేశాలు రావటంతో ఆనాటి నుండి ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేశారన్నారు. పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో ప్రస్తుతం 30వేల మందికి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పెన్షన్‌దారులు ఉండటం అతిశయోక్తి కాదన్నారు. అంతేకాక ఖమ్మం కార్పొరేషన్ దుస్థితిని మార్చాలని సంకల్పంతో ఉదయమే సైకిల్ ఎక్కి వాడ వాడలా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి ప్రజల అవసరాలను తీర్చారని, వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయించారన్నారు. కనీస సౌకర్యాలైన త్రాగునీరు, రోడ్లు, అంతరాయంలేని విద్యుత్, మురుగుకాల్వలు, ఇతర సమస్యలను పరిష్కరించారన్నారు. సామాన్యులు తమ ఆడబిడ్డలకు పెళ్లిచేసి అప్పులపాలు కాకుండా ఉండాలని ప్రభుత్వం సంకల్పించిన దరిమిలా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా రూ.లక్షలు మంజూరు చేయించి మంజూరైన చెక్కులను తానే స్వయంగా మోటార్ సైకిల్‌పై వెళ్లి లబ్దిదారులకు ఇంటి వద్దే చెక్కులు ఇచ్చిన గుర్తులు ఖమ్మం ప్రజల గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఖమ్మం ప్రజలకు అభివృద్ధిని కొత్తగా పరిచయం చేసి చూపించిన ఘనత మంత్రి పువ్వాడ సొంతం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆడపిల్ల హక్కులపై అవగాహన కల్పించాలి

**-ఉత్తమ పౌరురాళ్ళుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే ..**

**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి**

*భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :*

మన సమాజంలో టీచర్ల యొక్క పాత్ర చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ టీచర్లకు గౌరవ మర్యాదలు ఇస్తుంటారని, అటువంటి టీచర్ల హోదాలో ఉన్న మనం ఆడపిల్ల యొక్క హక్కుల గురించి, వారి యొక్క సమస్యలు గురించి వారు తెలుసుకునే విధంగా అవగాహన కల్పించి, వారిని ఉత్తమ పౌరురాలుగా చేసే బాధ్యత మనందరిపై ఉందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. గురువారం వైటీసీలో వాయిస్ ఫర్ గర్ల్స్ మూడు రోజుల శిక్షణ ముగింపు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు వారి యొక్క హక్కుల గురించి, ఆరోగ్యం, మానసిక స్థితిగతులను వారికి అర్థమయ్యే రీతిలో ఇక్కడ శిక్షణ తీసుకున్న



మహిళా టీచర్లు వారికి తెలియజేయాలని, సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, గృహహింస, వారిపై జరుగుతున్న అన్యాయాలను ఏవిధంగా ఎదుర్కోవాలో పూర్తిస్థాయిలో బాలికలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆడ పిల్లలలోని ఆరోగ్య స్థితిగతులు, వారి యొక్క సమస్యలు, మహిళా హక్కులు, మానవ నైతిక విలువల గురించి, విద్య పట్ల మక్కువ గలిగేలా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, రాజ్యాంగంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ హక్కులు కల్పించినందున వాటి గురించి ప్రత్యేకంగా తెలియజేయాలని పేర్కొన్నారు. మారుమూల ఆదివాసి గ్రామాలలో నేటికీ కొన్ని చోట్ల బాల్యవివాహాలు జరుగుతుంటాయని, వాటిని ఎలా అరికట్టాలో బాలికలకు అవేర్నెస్ కలిగించి, తరగతి గదిలో తప్పనిసరిగా వాటి యొక్క మూలాల గురించి చెప్పాలని అన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎక్కువ శాతం మహిళా టీచర్లే ఉంటారు. కాబట్టి ప్రతిరోజు ఆడపిల్లల యొక్క మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వారికి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అడిగి తెలుసుకొని ఆ సమస్యను నివృత్తి చేసి, వారు హుషారుగా చదువుకునేలా మహిళలమైన మనం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 76 మంది మహిళా టీచర్లకు వాయిస్ ఫర్ గర్ల్స్ సంబంధించిన శిక్షణ ఇచ్చామని, త్వరలో ఆశ్రమ పాఠశాలల్లో విద్య నేర్పిస్తున్న మహిళ టీచర్లందరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఏటిడిఓ నరసంహారావు, జిసిడిఓ అలివేలు మంగతాయారు, హైదరాబాదు నుండి వచ్చిన వాయిస్ ఫర్ గర్ల్స్ విశ్వాని బృందం మహిళలు పాల్గొన్నారు.



# ఈ నెల 16 నుంచి 18 వరకు జాతీయ సమైక్యత వారోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*




ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏరాప్రట్లు చేయాలని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు నిర్వహణపై గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించుకున్నామని, అదే విధంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను నిర్వహించాలని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ ప్రసాదరావు, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత అన్ని శాఖలఅధికారులు పాల్గొన్నారు.

**- దళితబంధు యూనిట్లు ఏర్పాటులో నైపుణ్యం, అనుభవాలను పరిగణలోకి తీసుకోవాలి**

అనంతరం కలెక్టర్ అనుదీప్ దళితబంధు యూనిట్ గురించి మాట్లాడారు. దళితబంధు యూనిట్ల ఏర్పాటులో నైపుణ్యం, అనుభవాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో 421 మంది దళితులను దళితబంధుకు ఎంపిక చేశామని, ఇప్పటి వరకు 356 యూనిట్లు ఏర్పాటుకు 35 కోట్ల రూపాయలు దళజతులను దళితబంధుకు ఎంపిక చేశామని, మిగిలిన యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఐడబ్ల్యూసీ, గిరిజన ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.